

2లో

## ప్రకృతి విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 19, మే 2026 16 పేజీలు


# వెలవెలపోతున్న గిరిజన దర్బార్

అధికారుల అలసత్వంతో గిరిజన దర్బార్ పై తీవ్ర విమర్శలు



సమస్యల పరిష్కారం లేక గిరిజనుల నిష్క్రమణ

గిరిజన దర్బార్‌కు గండి కొడుతున్న అధికారుల నిర్లక్ష్యం

ఐటిడిఏ అంపశయ్యపై ఉందని విమర్శల వెల్లువ

ఖాళీ కుర్చీలతో నెట్టుకొస్తున్న గిరిజన దర్బార్..

ఉమ్మడి వరంగల్ జిల్లా గుండెకాయకు ఏమైంది..

ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి

ఆదివాసీల సమస్యలు అంటే చిన్న చూపా..

మన్య సీమ పరిరక్షణ డోలు దెబ్బ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య

ఏటూరునాగారం ఐటిడిఏలో ఒకప్పుడు గిరిజనుల సమస్యలకు ఆశాకిరణంగా నిలిచిన గిరివాణి - గిరిజన దర్బార్" కార్యక్రమం నేడు నిర్లక్ష్యపు నీడలో కూరుకుపోయింది. ఆదివాసీల సమస్యలను నేరుగా విని పరిష్కరించాల్సిన వేదిక ఇప్పుడు ఆ జాతి ప్రజల విశ్వాసాన్ని కోల్పోతూ అంపశయ్యపై పడిందనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏ గడప తొక్కిన వందలాది ఆదివాసి గిరిజనులతో కిక్కిరిసిన రోజులు ఎక్కడ..? అనే ప్రశ్నలు వినబడుతున్నాయి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

2 లో





# సలసల

ఉక్కపోతతో అల్లాడుతున్న జనం

మరో నాలుగు రోజులు నిప్పుల కొలిమి

అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

రోహిణి కార్తెను తలచుకొని ఆందోళన

జూన్ మొదటి వారంలో తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

2 లో

సూర్యుడు సుర్రుమంటున్నాడు. ప్రచండ బానుడి ప్రతాపానికి జన జీవనానికి ఇబ్బంది కలుగుతుంది. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నిప్పుల కొలిమి ని తలపిస్తుంది. మరో నాలుగైదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న నాలుగు రోజులు 45 డిగ్రీల సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలలో తీవ్ర వడగాలులు కూడా విస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో







## అంబాల గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ అనుమానాస్పద మృతి

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మాదారపు సురేష్ (40) పెరుకపల్లి శివారులోని మామిడి తోటలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సురేష్ తండ్రి ఎల్లయ్య. కులం రజక. వృత్తి రీత్యా అదే గ్రామానికి చెందిన బోయిని శ్రీకాంత్, తండ్రి కొమురయ్య వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా 17.05.2026 ఆదివారం ఉదయం 6 గంటలకు ఇంటి నుంచి పనికి వెళ్లిన సురేష్ రాత్రయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అదే రోజు రాత్రి సుమారు 10 గంటల సమయంలో పెరుకపల్లి గ్రామ శివారులోని మామిడి తోటలో సురేష్ విగతజీవిగా పడి ఉండటాన్ని గుర్తించారు. మృతుడి ముక్కు నుంచి రక్తం కారడంతో పాటు ఎడమ కాలు విరిగి ఉండటంతో అనుమానాస్పద మృతిగా భావించి భార్య మాదారపు సుమలత పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ నవీన్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని పేర్కొన్నారు. మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నామని, సీఐ తెలిపారు. ఈ ఘటనతో అంబాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వడదెబ్బతో మహిళ మృతి

మల్హర్ రావు, మే 18, ప్రభాతవా



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తిక్క రమ (55 ) అనే మహిళ వడదెబ్బ వలన మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకెళ్తే తాడిచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసిన తమ వడ్లను ఆరబెట్టే క్రమంలో ఆదివారం ఎండలో పనిచేయడం వల్ల వడదెబ్బ తగిలి అక్కడే స్పృహ కోల్పోవడం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన భూపాలపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు హన్మకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి పంపించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## సీఎం, ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేసిన ఉద్యమకారులు



నర్సంపేట, మే 18, ప్రభాతవార్త

తెలంగాణ ఉదనయమకారులను గుర్తించేందుకు రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటాలకు ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్థూపం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షనీయమని వారన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నంద్యాల వెంకట్ గౌడ్, అధ్యక్షులు సంఘ మహేందర్, లీగల్ సెల్ బాధ్యులు నీలం శ్రీధర్ రావు, ఐక్యవేదిక ఉపాధ్యక్షులు తప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో వివిధసమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. 262అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రంగారావు, జనగామ మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సీపీఓ చిన కోట్యా నాయక్, వివిధశాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావి గ్రామంలోని ముర్గీవాల చికెన్ సెంటర్లో పనిచేసే తొగర్రాయి గ్రామానికి చెందిన కీ.శే.ఆవుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా చికెన్ సెంటర్ ఓనర్ ద్యాగం ప్రతాప్ వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ద్యాగం ప్రతాప్, శివాజీలు రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాస రమ చేరాలు, బండారి రమేష్, కూరతోట స్వప్న సురేష్, సీనియర్ నాయకులు ఆవుల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ, నాయకులు బండారి ప్రకాష్, అల్లాపురం ప్రదీప్, గ్రామస్తులు కొనుకటి రమేష్, శ్రీనివాస్, పల్నాటి నర్సింహస్వామి, ఆవుల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలిన మొక్కజొన్నలు

చెన్నారావుపేట, మే 18, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు మొక్కజొన్నలు కాలిన సంఘటన నెలకొంది. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రైతు చింతకింది అజేందర్ రెండు ఎకరాల మొక్కజొన్నలు బస్తాలు నింపి, మార్కెట్కు తీసుకువెళ్దామని అనుకునే లోపే గుర్తుతెలియని రైతు మొక్కజొన్న చొప్పకు నిప్పు అంటించడంతో గాలికి వచ్చినట్టు రైతు ఆవేదన చెందుతున్నారు. చుట్టుపక్క రైతులు చూసి మంటలు ఆరిపోయినప్పటికీ అప్పటికే నష్టం జరిగిందని రైతు అజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల రూపాయల నష్టం జరిగిందని రైతు ఆవేదన చెందారు. తెల్లారితే వరంగల్ మార్కెట్కు వేసుకెళ్తామని అనుకుంటే ఈ లోపు నష్టం జరిగిందని రైతు కుటుంబం ఆవేదన చెందారు. అధికారులు, ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి నా కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు చింతకింది అజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఆల్ ఇండియా కెమిస్ట్రీ బంద్‌ను విజయవంతం చేయాలి

ఖానాపురం, మే 18, ప్రభాతవార్త



ఆన్‌లైన్ ఫార్మసీకి నిరసనగా ఈ నెల 20న చేపట్టిన ఆల్ ఇండియా కెమిస్ట్రీ బంద్‌ను విజయవంతం చేయాలని మండల ప్రెసిడెంట్ నెల్లూరి మనోహర్ కోరారు. సోమవారం ఖానాపురం ఎమ్మార్వోకి, ఖానాపురం ఎస్ఐకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసీ వ్యవస్థ పరిరక్షణ కోసం యథేచ్ఛగా జరుగుతున్న ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాలు, యువతను మత్తుకు బానిసలుగా మార్చే మందుల అక్రమ సరఫరా, నకిలీ, నాసిరకం మందుల ప్రమాదాన్ని అరికట్టేందుకు. రేపు అనగా 20న నిర్వహించబడుతున్న భారత్ కెమిస్టుల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపు యజమానులు మాటూరి కుమారస్వామి, నాలం వెంకన్న, కంభంపాటి యాకన్న, బి శ్రీనివాస్, సతీష్, రవీందర్, సహదేవ్, తదితర మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## మంచి ప్రవర్తన కలిగి ఉంటేనే కేసుల నుంచి విముక్తి

నర్సంపేట, మే 18, ప్రభాతవార్త

రౌడీ షీటర్లు తమ ప్రవర్తన మార్చుకొని క్రమశిక్షణతో కలిగి ఉంటేనే కేసుల నుంచి విముక్తి చేస్తామని స్థానిక ఏసీపీ రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్‌లోని 120మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రౌడీ షీటర్ల ఆగడాలు అధికం అయిపోతున్నాయని వారిలో మార్పు రావాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ అధికారి ఆదేశం మేరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కేసుల పాలై ఇబ్బందులు పడుతున్న రౌడీ షీటర్లు తమ పద్ధతులను మార్చుకొని మంచి జీవితం గడపాలన్నారు. పోలీసు ఆదేశాలను బేఖాతరు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయనతో పాటు సీఐ ఎస్ఐలు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్

నెక్కొండ, మే 18, ప్రభాతవార్త



మండలంలోని పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గై మల్లయ్య మృతి చెందగా మృతదేహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్, చల్ల శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు పడాల రవి, మెండే రవి, పడాల రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ జమండ్ల రాములు, మండల నాయకులు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బిర్రు చందర్, పడాల సురేందర్, పడాల శ్రీనివాస్, వేణు తదితరులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్కారు దావఖానలో ఉచిత వైద్యం, మందులు, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కోమల, బుజ్జమ్మ, ఆశా కార్యకర్తలు, రాధిక, సరళ, సునిత, హెల్త్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది



దుగ్గొండి, మే 18, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో సోమవారం సమ్మర్‌క్యాంపు 7వ రోజుకు చేరుకుంది. విద్యార్థులు క్యారమ్, వాలిబాల్, తాడు, కబడ్డీ, చదరంగం, డ్రాయింగ్, పలు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి క్యాంపులతో పిల్లలు బయట తిరగకుండా ఈ క్యాంపులతో జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పలిమెల గ్రామపంచాయతీలో ఘనంగా యువజన వారోత్సవాలు

ఉత్సాహంగా సాగిన యోగా, మెడిటేషన్ మరియు వాకథాన్....

పాల్గొన్న ఎంపీడీవో సాయి పవన్, సర్పంచులు......





**పలిమెల, మే 18, ప్రభాత వార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక్త 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా..సోమవారం నుండి పలిమెల గ్రామపంచాయతీ పరిధిలో యువజన వారోత్సవాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మే 18 నుండి మే 23 వరకు వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు యువత, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పలు ఆరోగ్యకరమైన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మానసిక ప్రశాంతతకు యోగా.. శారీరక దృఢత్వానికి వాకథాన్!.....ఈ వారోత్సవాల ప్రారంభం సందర్భంగా పలిమెల గ్రామపంచాయతీలో ఉదయాన్నే ప్రత్యేకంగా యోగా మరియు మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా నిర్వాహకులు వివరించారు. అనంతరం యువతలో చైతన్యాన్ని నింపుతూ రెండు కిలోమీటర్ల మేర వాకథాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ వాకథాన్‌లో యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేస్తూ ఉత్సాహపరిచారు.ప్రజాప్రతినిధులు, అధికారుల పిలుపు.....ఈ కార్యక్రమంలో పాలుగోన్నా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. యువత దేశానికి వెన్నెముక అని, వారి శారీరక, మానసిక వికాసానికే ప్రభుత్వం ఈ యువజన వారోత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో యువత భాగస్వామ్యం వహించి గ్రామాలను ప్రగతిపథంలో నడిపించాలని వారు పిలుపునిచ్చారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రతిరోజు యోగా, వ్యాయామం వంటివి అలవర్చుకోవాలి. అప్పుడే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. అని సాయి పవన్, ఎంపీడీవో అన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు, గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాబోయే ఐదు రోజుల పాటు మరిన్ని వినూత్న కార్యక్రమాలతో ఈ వారోత్సవాలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ఏర్పాటుపై హర్షం

మల్హర్ రావు, మే 18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మండల కేంద్రమైన తాడిచెర్లలో ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు బూడిద సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల గుర్తింపుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం అని అన్నారు.ఈ కార్యక్రమానికి టియూఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దశాబ్దాల తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను గుర్తించి, వారి సంక్షేమం కోసం ఉన్నత స్థాయి కమిటీని నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జీవో నెంబర్ 679 ద్వారా ఏర్పాటైన కేకే కమిటీ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి దోహదపడి నిజమైన ఉద్యమకారులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో గత 9 ఏళ్లుగా చేసిన నిరంతర పోరాటాలు, అనేక వినతుల ఫలితంగానే ఈ కమిటీ ఏర్పాటైందని, అందుకు టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, ఉద్యమ కారులు చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్య, కోట చంద్రమౌళి, బడితల వెంకటస్వామి, గడ్డం లచ్చయ్య, కోట నవీన్, గణేష్, జునగరి పద్మ, మేకల కళ, వసంత, యశోద, విజయ తదితరులు పాల్గొన్నారు.



# మల్హార్ మండల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

## బిఆర్ఎస్ నాయకుల సవాల్

**మల్హార్ రావు, మే 18, ప్రభాతవార్త** మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇనుముల సత్యనారాయణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇనుముల సత్యనారాయణ మాట్లాడుతూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పుట్టిన రోజు సందర్భంగా తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం భారీ ఎత్తున ఏర్పాటు చేసిన రక్తదాన శిఖరం విజయవంతం కావడం చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక మాట్లాడుతున్నారని అన్నారు. రుద్రారం గ్రామ అభివృద్ధి పై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు బాధాకరమని, ఎవరి హయాంలో గ్రామం అభివృద్ధి చెందిందో రుద్రారం ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హయాంలోనే మల్హార్ రావు మండలంలో అనేక వంతెనలు, రోడ్లు మరియు విద్యుత్ సబ్స్టేషన్లు నిర్మించి అభివృద్ధి చేశారని తెలిపారు.మా నాయకుడు ఎంతమంది స్థానిక యువకులకు ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పమని అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో వాట్సఅప్ వేదికగా వినిపిస్తున్న మీ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు సబండ మహిళ గురించి పాడిన పాట పై మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ఇనుముల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పగడాల నారాయణ, సంపత్ మహారాజ్, రాజబాపు వెంకటచారీ, రాము కార్తీక్ రాకేష్ వెంకటేష్, శంకర్, రవి ప్రశాంత్, సతీష్, హరీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాముత్తారంలో ఘనంగా ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ మారథాన్

ప్రజాపాలన 99 రోజుల యాక్షన్ ప్లాన్..

ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ప్రజలు.



**మహాముత్తారం, మే 18, ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మహ ముత్తారం మండల కేంద్రంలో యూత్ వీక్ (యువజన వారోత్సవాలు) కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా యువతను, ప్రజలను శారీరక శ్రమ వైపు ప్రోత్సహించేందుకు ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ మారథాన్ మరియు ఫిజికల్ లిటరసీ (శారీరక అక్షరాస్యత) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మారథాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక ఫిట్‌నెస్ సాధించాలని, నిత్యం వ్యాయామం చేయడం ద్వారా మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తాయని పిలుపునిచ్చారు. ఈ మారథాన్ మరియు క్రీడా అవగాహన కార్యక్రమంలో మండల సూపరింటెండెంట్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, జోడి కృష్ణవేణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ, పీఈటీ భారతి, గ్రామ ఉప సర్పంచ్ రామినేని పూజిత, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, స్థానిక యువత, స్కూల్ విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# 20న మెడికల్ షాపులు దేశ వ్యాప్తంగా బందు పిలుపు

మల్హార్ రావు, మే 18, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల డ్రగిస్ట్ అండ్ కెమిస్ట్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై 2 రాజన్ కి, తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఆన్‌లైన్ ద్వారా డ్రగ్స్ విక్రయాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా జరుగుతోందని పేర్కొంటూ వాటిని తక్షణమే నిషేధించాలని కమిటీ డిమాండ్ చేసింది.జాతీయ స్థాయి బంద్ పిలుపులో భాగంగా ఈ నెల 20వ తేదీ బుధవారం మల్హార్ మండలంలోని అన్ని మెడికల్ షాపులను బంద్ చేయనున్నట్లు కమిటీ ప్రకటించింది. ఈ బంద్‌కు మండల ప్రజలు సహకరించాలని కోరింది.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఒక రోజు ముందుగానే అత్యవసర మందులు కొనుగోలు చేసుకోవాలని మండల కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ప్రమాదకరంగా ఆన్సాన్ పల్లి ప్రధాన వాటర్ ట్యాంక్

మల్హార్ రావు, మే 18, ప్రభాతవార్త





మండలంలోని అన్సాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రధాన వాటర్ ట్యాంక్ ప్రమాదకర స్థాయిలో ఉందని బిఆర్ఎస్ నాయకులు బానోతు రాజ్ కుమార్ ( ఢిల్లీ రాజు) ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రధాన వాటర్ ట్యాంక్ ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితుల్లో ఉందని గడచిన నాలుగు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది భయం భయంగా ట్యాంక్ శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. వాటర్ ట్యాంకు పరిస్థితిపై నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత నిర్వహించిన మొదటి గ్రామ సభలో సర్పంచ్ మరియు ఏఈ లకు విన్నవించిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. రాబోయే వర్షాకాల సమయంలో భారీ వర్షాల కారణంగా ప్రమాద అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కావున ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రమాదపు అంచున ఉన్న ప్రధాన వాటర్ ట్యాంక్ ని వెంటనే తొలగించి నూతన వాటర్ ట్యాంకును నిర్మించాలని బానోతు రాజ్ కుమార్ కోరారు.

# వ్యాయామాలతోనే శారీరక ధృఢత్వం మానసిక స్థైర్యం

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త :**

వ్యాయామాలతోనే శారీరక ధృడత్వంతోపాటు మానసిక స్థైర్యం, ఆరోగ్యం ఓర్పు సహనం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం యువజన, క్రీడలవారోత్స వాల సందర్భంగా జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ నుండి ధర్మకంచ స్టేడియంవరకు నిర్వహించిన 2కేరన్‌ను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ ప్రతీరోజూ వాకింగ్, రన్నింగ్ ప్రక్రియ మన శారీరకఓర్పును, మానసిక దృఢత్వాన్ని పరీక్షించే ఒకగొప్ప క్రీడాంశమని తెలిపారు. స్ట్రాటజీ, వేగం, ఎనర్జీని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు మనకు చాలా ఉపయోగమని, అలాగే మనలో క్రమశిక్షణ, ఓర్పును పెంపొందుతాయన్నారు. గుండె జబ్బుల ప్రమాదాన్నితగ్గించి, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని, రోగనిరోధకశక్తిని మెరుగుపరచడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ధర్మకంచ మినీస్టేడియం వరకు సాగిన ఈరన్ అనంతరం ఆరోగ్యానికి అవసరమైన వివిధ యోగాసనాలని అధికారులు, విద్యార్థులచే యోగ మాస్టర్‌లు ప్రాక్టీస్ చేయించారు. ఈ రన్‌లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీవో గోపిరామ్, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు, యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్ పాల్గొన్నారు.

# కలెక్టర్ పనితీరుపై విమర్శలు సరికాదు

**- పీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణ నాయక్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా కలెక్టర్ పనితీరుపట్ల కావాలనే విమర్శలు చేయడం సరికాదని పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. సోమవారం డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డా. లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా కలెక్టర్‌పై కొందరు పైరవీకారులుచేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. వారిస్వంత ప్రయోజనాలు నెరవేరకపోవడంతో కొందరువ్యక్తులు కలెక్టర్ పనితీరుపట్ల కావాలనే విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వఅధికారులు ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో పారదర్శకంగా పనిచేస్తున్న సమయంలో ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు నిజమైన అర్హులైన ప్రతికుటుంబానికి చేరేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ముఖ్య నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, రేషన్‌కార్డులు తదితర సంక్షేమపథకాలు ఎలాంటి రాజకీయ, పైరవీ జోక్యంలేకుండా ప్రజలకు అందేవిధంగా చర్యలు కొనసాగించాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తంచేశారు. ప్రజలు



అసత్యప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మార్కెట్ ఛైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కంచె రాములు, డీసీసీ ఉపాధ్యక్షులు ఉడత రవియాదవ్, జనరల్ సెక్రటరీ జిల్లెల్ల సిద్దారెడ్డి, ఎండి అన్వర్, జమాల్ షరీఫ్, నర్మెట్ట మండలఅధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు చింతకింది మల్లేష్, జాయ మల్లేష్, కర్రే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్ చెక్‌పవర్ తొలగింపు ఆలోచనలు విరమించాలి

**- జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్**

**జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త :**

ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్ తొలగింపుపై ఇటీవల వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌ల హక్కులు, గ్రామస్థాయి ప్రజాస్వామ్య పరిరక్షణకోసం జనగామ జిల్లా కలెక్టర్‌కు సోమవారం మెమొరాండం అందజేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీల్లో పారదర్శకత, ప్రజాధన పరిరక్షణ బాధ్యతాయుత పాలనకోసం ఉప సర్పంచ్‌లకు చెక్‌పవర్ ఎంతో అవసరమన్నారు. గతంలో గ్రామపంచాయతీల్లో ఏకపక్ష నిర్ణయాలు, పారదర్శకత లోపించడంవల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకే ప్రభుత్వం ఉపసర్పంచ్‌లకు చెక్‌పవర్ కల్పించిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ అధికారాలను తొలగించే ప్రయత్నాలు చేయడం గ్రామస్థాయి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే కాకుండా, మళ్లీ అవినీతికి అవకాశాలు కల్పించే ప్రమాదం ఉందన్నారు. ఉపసర్పంచ్‌ల చెక్‌పవర్ తొలగింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపసర్పంచ్‌లు ఐక్యంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. గ్రామాలఅభివృద్ధి, ప్రజల విశ్వాసం పారదర్శక పాలన కొనసాగాలంటే ఉప సర్పంచ్‌ల హక్కులు యథాతథంగా కొనసాగాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఉపసర్పంచ్‌లు కే. రాజుయాదవ్, కూర శంకర్‌నాయక్, జోగుఅనిల్, చెలివేరు మహేందర్, కిరణ్ తదితరులు పాల్గొని ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

# యువతలో క్రీడాస్ఫూర్తి నింపేందుకే టుకే రన్

**- ఎంపీడీవో లావణ్య**

**బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో సోమవారం యువజన, క్రీడలు, పర్యాటక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా నిర్వహించిన టుకె రన్‌ను బచ్చన్నపేట ఎంపీడీవో లావణ్య స్థానిక సెంట్రల్ బ్యాంకువద్ద జెండాఊపి ప్రారంభించారు. సెంట్రల్ బ్యాంకునుంచి ప్రధానచౌరస్తా వరకు నిర్వహించిన ఈరన్‌లో



యువతీ యువకులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం క్రీడా స్ఫూర్తి నినాదాలతో సందడిగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో లావణ్య మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువతతో



పాటు ప్రజలందరూ భాగస్వాములై మండలఅభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగారావు, వివిధశాఖల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండలపరిధిలోని యువతీ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# టూ వీలర్‌ను డీ కొట్టిన కారు -దంపతులు మృతి





**నర్సంపేట, మే 18, ప్రభాతవార్త**

కూరగాయలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తూ రోజువారి జీవనంలో భాగంగా నర్సంపేటలో కూరగాయాలు విక్రయించి సొంత గ్రామానికి వెళుతున్న భార్యభర్తలను మృత్యువు కారు రూపంలో వచ్చి బలితీసుకుంది. ఈ ఘటన నర్సంపేట శివారు 365 జాతీయ రహదారి ఖానాపురం





రోడ్డులో రైస్ మిల్లుల వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట గ్రామపంచాయతీ శివారు పాల్తీయతండాకు చెందిన బోడ రమేష్ పూలమ్మ అనే దంపతులు నర్సంపేటలో కూరగాయాలు అమ్మి తిరిగి పోతుండగా ఖానాపురం నుండి వస్తున్న డ్రైవర్ మద్యం మత్తులో ఉండి టూవిలర్‌ను డీకొట్టాడు. దీంతో భార్యభర్తలు అక్కడికక్కడే మృతిచెందారు. దంపతులు ఇద్దరు సరైన మార్గంలోనే వెళుతున్నప్పటికి ఖానాపురం నుంచి అతివేగంగా వస్తున్న కారు డ్రైవర్ రాంగ్ రూట్‌లో వచ్చి బైకును డీకొట్టడం వల్లనే దంపతులు అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఇదిలా ఉండగా నర్సంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

# దళితులకే కాంగ్రెస్ మండల అధ్యక్షపదవి కేటాయించాలి

**బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని దళితవర్గాలకు కేటాయించాలని దళిత కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని శ్రీనివాస గార్డెన్లో నిర్వహించిన దళిత ముఖ్య నాయకుల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి, జిల్లా ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ నగరిగారి ప్రీతంను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తమవినతిపై వారు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. బచ్చన్నపేట మండలంలో దళితుల జనాభా నిష్పత్తి అధికంగా ఉన్నందున కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్ష పదవిని దళితులకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంకోసం దళితులు అహర్నిశలు కృషి చేస్తున్నప్పటికీ, వారికి తగిన గుర్తింపు, పదవులు దక్కడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులను కేవలం పనులకే పరిమితం చేయకుండా పార్టీలో కీలకబాధ్యతలు అప్పగించాలని నాయకత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పడమటికేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దెలరమేష్, మండల యువజన నాయకులు కళ్లెం రమేష్, సీనియర్ నాయకులు బంధారం క్రాంతికుమార్, కర్రెనరేష్, అల్వాల్ రమేష్, మొద్దు బాలభాస్కర్, పాకాల చిరంజీవి, నర్సింగ ఎల్లేష్, బెజగం నరేష్, అల్వాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ

**కొండమల్లేపల్లి, మే18, ప్రభాతవార్త:**

పట్టణంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో దాతల సహకారంతో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణానికి చెందిన ధనలక్ష్మి ట్రేడర్స్ యజమాని బండారు శ్రీకాంత్ చలివేంద్రానికి 100 కేజీల పెరుగు వితరణ చేయగా, ఆయన పాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. నిర్వాహకులు శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. మజ్జిగ పంపిణీ వద్ద ప్రజల రద్దీ పెరుగుతూ ఉంది.

ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని, కఎంపీ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సేవలు విస్తరించాలని కోరారు.

## ఫారెస్ట్ ఫైర్స్ నియంత్రణపై మాక్‌డ్రిల్

తాడ్వాయిలో పరిశీలించిన కలెక్టర్ హేమంత్ సహదేవరావు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే18:** ములుగు జిల్లా తాడ్వాయి డివిజన్ పరిధిలోని దేవునిగుట్ట వెస్ట్ బీట్‌లో నిర్వహించిన అడవి మంటల నియంత్రణ మాక్‌డ్రిల్‌ను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో వికాస్ మీనా పాల్గొన్నారు. అడవి మంటల కారణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించిన కలెక్టర్.. వన్యప్రాణులు, అటవీ సంపదకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా క్విక్ రెస్పాన్స్ బృందాలు బ్లోయర్స్, బీటర్స్, ఫైర్ రేక్‌ల వినియోగంతో మంటలను అదుపు చేసే విధానాలను ప్రదర్శించాయి. కార్యక్రమంలో అటవీ, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## యువజన క్రీడల వారోత్సవాలకు శ్రీకారం

ములుగులో ప్రారంభమైన ఆరు రోజుల కార్యక్రమాలు



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే18:** ములుగు జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 18 నుంచి 23 వరకు వివిధ స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ తెలిపారు. సోమవారం నిర్వహించిన"ఫిట్ యాక్టివ్ తెలంగాణ" మారథాన్, ఫిజికల్ లిటరసీ కార్యక్రమాలకు క్రీడా కారులు, విద్యార్థులు, కోచ్‌లు భారీగా హాజరయ్యారు. సంక్షేమ భవనం నుంచి ప్రారంభమైన రన్ విజయవంతమైంది. ఈ వారోత్సవాల్లో కెరీర్, నైపుణ్యాభి వృద్ధి, యువ నాయకత్వ సదస్సు, క్రీడా దినోత్సవం, క్లీన్ తెలంగాణ కార్యక్రమాలు, ఉద్యోగ సాధన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, క్రీడా సంఘాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## వరదలపై అప్రమత్తతే రక్షణ

జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

విజయవంతంగా ముగిసిన విపత్తుల మాక్ ఎక్సర్సైజ్.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే18:** వరదల సమయంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సూచించారు. వర్షాకాలంలో సంభవించే విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ములుగు జిల్లాలో సోమవారం నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ విజయవంతమైంది. జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీస్, ఫైర్, సీఆర్పీఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో రక్షణ చర్యలను ప్రదర్శించాయి. బందారుపల్లి రాళ్లవాగు వద్ద వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, మృతదేహాల రికవరీ, పునరావాస కేంద్రాలకు తరలింపు వంటి విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జ్యోతిరావు పూలే కాలనీలో ఇంటి పైకప్పులపై చిక్కుకున్న వారిని తాళ్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని ప్రత్యేక బృందాలు ప్రదర్శించాయి. విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించడాన్ని కలెక్టర్ అభినందించారు.

## ములుగు పర్యాటకానికి రీల్స్ పోటీలు

విజేతలకు నగదు బహుమతులు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా పర్యాటక వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ఇన్ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మే 21న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇన్ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మే 21 నుంచి 30 వరకు ములుగు పర్యాటకం, సంస్కృతిపై 4కే వీడియో రీల్స్ రూపొందించి సమర్పించవచ్చన్నారు. ఉత్తమ రీల్స్‌కు మొదటి బహుమతి ..21 వేలు, రెండో బహుమతి ..15 వేలు, మూడో బహుమతి..10 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇన్ఫ్లుయెన్సర్లు, సోషల్ మీడియా క్రియేటర్లు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని, ఎంపికైన కంటెంట్‌ను జిల్లా అధికారిక సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

## ములుగులో రెడ్‌క్రాస్ సభ్యత్వ డ్రైవ్ ప్రారంభం

### సేవాభావం ఉన్నవారంతా సభ్యులుగా చేరాలి:

### కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ తెలంగాణ చైర్మన్ శివ్ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు ఈ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. మే 1 నుంచి 31 వరకు ప్రభుత్వ ఉద్యోగులు, సేవాభావం కలిగిన ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్ సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కోసం సంక్షేమ భవనంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి శిరుప సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతల సన్నిధిలో కలెక్టర్.

సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న

జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సోమవారం తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహ దేవరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు గిరిజన సంస్కృతి సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణం లో పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.



## పర్యాటక రంగానికి కొత్త ఊపు

ములుగులో హెరిటేజ్ వాక్, ప్రత్యేక కార్యక్రమాలు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే28:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాలో పర్యాటకాభివృద్ధికి విభిన్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ బ్రోచర్లు, పోస్టర్లను ఆవిష్కరించారు. మే 18 నుంచి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పర్యాటక వారోత్సవాల్లో భాగంగా మే 20న జాకారం శివాలయం వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. మే 21న యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, పర్యాటక శాఖ అధికారి శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 10 ఏళ్ల జైలు.

### ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త ,మే18:** ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా సెషన్స్ కోర్టు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఒక్కొక్కరికి రూ.1 లక్ష జరిమానా కూడా విధిస్తూ న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ తీర్పు వెలువరించారు. మహబూబాబాద్ జిల్లా పల్లియా శంకర్, వరంగల్ జిల్లా బూడిద శ్రీకాంత్‌లపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద అభియోగాలు రుజువుకావడంతో శిక్ష విధించారు. ఈ కేసులో అప్పటి ఎస్ఐ రవీందర్ ఫిర్యాదుదారుగా, సీఐ శ్రీనివాస్ దర్యాప్తు అధికారిగా వ్యవహరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ములుగు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ తెలిపారు

# బాలవికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణంపై గ్రామ సభ

## గాంధీనగర్ సర్పంచ్ భాను నిర్మల.




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గాంధీనగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో 350 మంది గ్రామ ప్రజలతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై అవగాహన కల్పిస్తూ గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలవికాస ఆదర్శ గ్రామం పథకం సీనియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసంత మాట్లాడుతూ, ఆదర్శ గ్రామం అంటే రోడ్డు భవనాలు నిర్మించుకోవడం కాదు వినూత్న కార్యక్రమాలను చేపడుతూ, క్రమశిక్షణతో గ్రామ ప్రజలందరూ కట్టు బాట్లు నియమాలు పద్ధతులు పెట్టుకుని, వాటిని పాటిస్తూ ఊరంతా కలిసి ఒకే మాట ఒకే బాటలో ఐక్యముతో ఉంటే ఆదర్శ ఆదర్శ గ్రామం సాధించుకోవచ్చుని, అభివృద్ధి గ్రామానికి ఆదర్శ గ్రామానికి తేడా మనకు అర్థం కావాలని డబ్బులుంటే అభివృద్ధి చేసుకోవచ్చు కానీ ఆదర్శ గ్రామమంటే ప్రజలందరూ కలిసి ఒకరికొకరు ఆలోచనలు అభిప్రాయాలు పంచుకుంటూ ఐక్యమత్యంతో గ్రామంలో ఉన్న వనరులను గుర్తించి వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించుకోవచ్చు ఈ సందర్భంగా ఎనిమిది కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం గ్రామ సర్పంచ్ బానోత్ ,నిర్మల వెంకన్న మాట్లాడుతూ మా గ్రామంలో పాల వికాసం సంస్థ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమానికి గ్రామపంచాయతీ నుండి పూర్తి సహకారం అందిస్తాము బాలవికాస ఆదర్శ గ్రామ నిర్మాణ పథకంలో మా గ్రామం ఎన్నుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంటుందన్నారు ఈరోజు మా గ్రామంలో ఒక పండగ వాతావరణం ఉందన్నారు గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు స్వచ్ఛందంగా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం తీసుకోవడానికి ముందుకొచ్చిన కమిటీ వాళ్లకు అభినందనలు తెలుపుతున్నాము అందరం కలిసి మన గ్రామాన్ని మార్చుకున్నామని గ్రామస్తులకు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, కూరాకుల సురేష్, రామావత్ సంధ్య, తేజావత్ హుని, లిక్కి కుమారస్వామి, లాకావత్ ఈరయ, బాలవికాస ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజ్ కుమార్ , డెవలప్మెంట్ ఏజెంట్లు , కే వినయ్ కుమార్, శంకర్ గ్రామం పెద్దలు గ్రామ ప్రజలు యువకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మాక్ డ్రిల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

గోవిందరావుపేట ప్రభాతవార్త




పసరతాడ్వాయి డివిజన్ పరిధిలోని తాడ్వాయి టీ రేంజ్, పసర గుండ్ల వాగు పరిధిలో ఉన్న జింకల బోర్డు సమీపంలో, లవ్వల సెక్షన్ దేవునిగుట్ట వెస్ట్ బీట్‌లో అడవి మంటల నిర్వహణపై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. సోమవారం ములుగు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అడవి మంటల మాక్ డ్రిల్ ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి మాక్ డ్రిల్ తీరును పరిశీలించారు. 39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్ ఠాకూర్ మాక్ డ్రిల్ కు పరిశీలకుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అడవి మంటలు సంభవించడానికి గల కారణాలు, వాటిని నివారించే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడవి మంటల వల్ల వన్యప్రాణులు, అటవీ సంపద, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ఎవరు కూడా ఎట్టి పరిస్థితుల్లో అడవికి నిప్పు అంటించరాదని ఉద్దేశపూర్వకంగా అటవీ ప్రాంతానికి హాని కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విన్యాసంలో భాగంగా సిబ్బంది అడవి మంటలను సురక్షితంగా అదుపు చేసే విధానాలను అడవి ప్రత్యక్షంగా ప్రదర్శించారు. క్విక్ రెస్పాన్స్ టీం బ్లోయర్స్, రేకర్స్, బీటర్స్, ఫైర్ రేక్ వంటి అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని వివరించింది. మంటలు వ్యాపించకుండా కౌంటర్ ఫైర్ లైన్లను సృష్టించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలోపసర గ్రామ సర్పంచ్ భూక్య సుమలత, వార్డు సభ్యులు, పసర గ్రామ ప్రజలు, అటవీశాఖ సిబ్బంది, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద విపత్తులపై అప్రమత్తతకు చల్వాయి లో 5వ బెటాలియన్ మాక్ డ్రిల్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ డి ఎమ్ ఏ) మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ములుగు జిల్లాలో వరద విపత్తులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు అత్యవసర పరిస్థితుల్లో సమన్వయ చర్యలను మెరుగుపరచడం లక్ష్యంగా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి 5వ బెటాలియన్ ఎస్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించబడింది. ఈ మాక్ డ్రిల్‌ను కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం మరియు ముల్లుగు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐ.ఏ.ఎస్ మార్గదర్శకత్వం మరియు రెవెన్యూ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మరియు మున్సిపల్ శాఖల సహకారంతో విజయవంతంగా 5వ బెటాలియన్ ఎస్డీఆర్ఎఫ్ బృందం నిర్వహించారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, గల్లంతైన వారిని గుర్తించడం, ప్రాథమిక చికిత్స అందించడం, అత్యవసర సహాయక చర్యలు చేపట్టడం వంటి అంశాలను ప్రదర్శించారు. సిబ్బంది ఆధునిక రక్షణ పరికరాలతో సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, 5వ బెటాలియన్ ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తి మరియు సేవా భావాన్ని అభినందించారు. ప్రకృతి విపత్తుల సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 5వ బెటాలియన్ సహాయ కమాండెంట్ టి వి ధర్మారావు ఆర్ ఐ సాయిబాబు ఆర్ స్ ఐ లు రఘు రెడ్డి ,మాధవరావు మరియు ములుగు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంత్య పుష్కరాల సందర్భంగా రామప్పలో ప్రత్యేక ఏర్పాట్లు, పూజలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొంది ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న రామప్ప దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లతో పాటు పూజలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ తెలిపారు. ఈనెల 21 నుండి జూన్ ఒకటో తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దర్శనాలు కల్పిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు అభిషేకములు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయని అన్నారు. అంత్య పుష్కరాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో పేర్కొన్నారు. జంగాలపల్లి, ఘనపూర్ క్రాస్ రోడ్డు వద్ద రామప్ప కు వచ్చే దారిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని అన్నారు. అత్యంత సులువుగా, వేగంగా రామప్ప దేవాలయ శైవ క్షేత్రాన్ని దర్శించుకుని తరించాలని ఈవో భాస్కర్ కోరారు.

# ఏటూరునాగారం వార్త

# వడ్ల కొనుగోళ్లపై ఎస్పీ ఫోకస్..

## తూకం అక్రమాలపై కఠిన చర్యలు:

## సుధీర్ రామనాథ్ కేకన్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా జంగాలపల్లి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కేకాన్ సుధీర్ రామనాథ్ సోమవారం పరిశీలించారు. డీఎస్పీ రవీందర్‌తో కలిసి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రవాణా వాహనాల కొరతతో వడ్ల తరలింపులో ఆలస్యం జరుగుతోందని, రైస్‌మిల్లుల్లో తూకం అక్రమాలు జరుగుతున్నాయని రైతులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం అబ్బాపూర్‌లోని శ్రీ మాతా ఆగ్రో టెక్ రైస్‌మిల్లును పరిశీలించిన ఎస్పీ.. తూకం యంత్రాలు, వడ్ల నిల్వ, నాణ్యత తనిఖీ విధానాలను పరిశీలించారు. రైతులకు అన్యాయం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# గిరిజన దర్బార్‌లో సమస్యల వెల్లువ.

## 45 వినతులు స్వీకరించిన ఐటిడిఏ పీఓ.

**ఏటూరునాగారం ప్రభాతవార్త,** ఏటూరునాగారం ఐటిడిఏలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ మండలాల నుంచి వచ్చిన గిరిజనులు 45 వినతులు సమర్పించారు. ప్రజల సమస్యలను స్వయంగా స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి లెనిన్ వత్సల్ టోప్పో ఐఏఎస్.. దరఖాస్తులపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు, అటవీ హక్కులు, భూ ఆక్రమణలు, బోర్లు, రహదారులు, విద్యుత్, తాగునీరు, ట్రైబల్ రిలీఫ్ ఫండ్, డ్రిప్ ఇరిగేషన్, సోలార్ లైట్లు తదితర సమస్యలపై వినతులు అందాయి. అక్రమ ఇసుక తవ్వకాలు, డీ సిల్టేషన్ పేరుతో జరుగుతున్న అక్రమాలు, గిరిజన చట్టాల అమలు, పేసా నిబంధనల అమలుపై పలువురు గిరిజన సంఘాల ప్రతినిధులు ఫిర్యాదులు చేశారు. సీతమ్మ సాగర్ పరిధి అంటూ జరుగుతున్న అక్రమ పుడికతీతను నిలిపివేయాలని కూడా వినతులు అందాయి. గిరిజనుల సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులకు పీఓ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఐటిడిఏ అధికారులు, పేసా కోఆర్డినేటర్లు, జియాలజిస్టులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 20వ తారీకు మెడికల్ షాపులు బంద్



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండల హెడ్ క్వార్టర్ లో, ములుగు జిల్లా మెడికల్ యూనియన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు. పూర్ణ చందర్రావు గారు ఆధ్వర్యంలో వారి సత్యదేవ మెడికల్ షాప్ ముందు, ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త ఒక్కరోజు మెడికల్ షాపుల బంద్ సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి, సభ్యులందరికీ పంచి 20వ తారీకున షాపు ముందు అంటించవలసిందిగా కోరినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒక్కరోజు దేశవ్యాప్త మెడికల్ షాప్ బంద్ వల్ల మండల ప్రజానీకం కి అసౌకర్యం కలిగిస్తున్నందుకు మన్నించాలని కోరుతూ, ఈ బంద్ కు మండల ప్రజలు మద్దతు కావాలని కోరుచూ, నెలవారీ మందులు వాడేవారు ముందుగానే కొనుక్కోని దగ్గర పెట్టుకోవాలని కోరినారు. ఇట్టి ఈ కార్యక్రమంలో, బచ్చు. పూర్ణచందర్రావు తో పాటు, మండల సభ్యులు, రామకృష్ణ, రామ్మూర్తి, రాంబాబు, అంకారావు, నరహరి, సురేష్, రమేష్, వెంకటేశ్వర్లు, కిషోర్, బాబురావు, పాల్గొన్నారు.

## హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడిగా సదానందం ఎన్నిక

**హసన్ పర్తి, మే 18, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడిగా ఎలుక రాజు సదానందం( వార్త) ఎన్నికైనట్లు ఎలక్షన్ అబ్జర్వర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ నెంబర్ కందుకూరి సంజీవ్ తెలిపాడు. హసన్ పర్తి మండలంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్న విలేకరులందరూ కలిసి ఆదివారం స్థానిక ఎమ్మెస్సార్ గార్డెన్ లో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో సభ్యుల అభిప్రాయం మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ పద్ధతిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపాడు. అధ్యక్షుడిగా ఎలుకరాజు సదానందం, దండుగూడెం రాజకుమార్ పోటీ పడగా సదానందం విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా గరిగే శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గోలే రవీందర్, కోశాధికారిగా దాడి



చిరంజీవి, ఉపాధ్యక్షులుగా రాజకుమార్, దాడి బిక్షపతి ఎన్నిక కాగా కార్యవర్గ, సభ్యులుగా కనుకుంట్ల సతీష్ , రామంచ మధుకర్ , జక్కుల విజయ్ , కాందారి అనిల్ , ఎండి వాజిద్ , నదునూరి బాబు కమిటీ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎలక్షన్ అబ్జర్వర్ సంజీవ్ తెలిపాడు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సదానందం మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న విలేకరుల మిత్రుల సమస్యలను ప్రెస్ క్లబ్ అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపాడు

## యోగ వాక్ ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చు

**నడికూడ,మే 18 (ప్రభత వార్త )**

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర 2రీలీ వాక్ థాన్ కార్యక్రమాన్ని తహసీల్దార్ రాణి ఎంపిడిఓ రామక్రిష్ణ జెండా ఊపి ప్రారంభించారు 2రీలీ వాక్ థాన్ తో పాటు యోగ కూడ చేయడం జరిగింది వారు అన్నారు యోగ చేయడం వలన మనం ఎంతో ఆరోగ్యంగా ఉండవచ్చునని ,మన ఆయుస్సు మనమే పెంచుకున్న వాళ్ళము అవుతామని , ప్రతిరోజు మన ఆరోగ్యం కొరకు 45 నిమిషాలు అయిన సమయం కేటాయించు కోవాలని ఎంపిడిఓ రామకృష్ణ మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలు కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని ప్రైవేట్ పాఠశాలలు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు మీ పిల్లలను పంపాలని మంచి ఉన్నత చదువులు చదుకుని ప్రభుత్వం పెట్టే పరీక్షల్లో పాస్ అయ్యి ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారు అని చెప్పడం జరిగింది మరియు ఉచితంగాపుస్తకాలు,బట్టలు,మధ్యాహ్నం



భోజనం కూడ ప్రభుత్వం అందిస్తుందని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రవిబాబు, ఎస్సై పవన్ ,ఎంపీవో మార్గవి రెడ్డి,డీటీ సత్య నారాయణ, ఆర్ఐ శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్ వివిధ గ్రామాల సర్పంచ్లు, బోగి శ్రీలత,ఓదెల శ్రీలత,జగత్ ప్రకాష్, మరియు వార్డు సభ్యులు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలన అధికారులు,ఫిజికల్ డైరెక్టర్ శివ, కార్యాలయ సిబ్బంది మరియు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## భూ వివాదంపై న్యాయం కోరిన బాధితుడు

**ధర్మసాగర్, మే 18 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన కొట్టె సురేష్ తన అన్నదమ్ములతో కొనసాగుతున్న భూ వివాదంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. సోమవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన తన వాదనలు వెల్లడించారు.తాను ధర్మసాగర్ శివారులో సొంతంగా ఎకరం భూమి కొనుగోలు చేశానని,తన తండ్రి కొట్టె ఇస్సాక్ కుటుంబ ఆస్తులను ముగ్గురు కుమారులకు పంచినట్లు తెలిపారు.తన అన్నదమ్ములు తమ వాటాలను విక్రయించుకు న్నారని,ప్రస్తుతం తాను సాగు చేస్తున్న భూమికి సంబంధించిన అంశంపై వివాదం కొనసాగుతోందని పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో తనపై కేసులు నమోదయ్యాయని,కోర్టు స్టే ఉన్నప్పటికీ ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.రౌడీషీట్ నమోదు కావడం వల్ల మానసికంగా,సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని పేర్కొన్నారు. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్,రైతుబంధు నమోదులు తన పేరుపై ఉన్నాయని తెలిపారు.ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తనకు రక్షణ కల్పించాలని కోరారు.కుటుంబ వివాదం కారణంగా తాను తీవ్ర ఆందోళనకు గురవుతున్నానని తెలిపారు.

## కేంద్రం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించారు

**ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు**

**రాయపర్తి ప్రభాతవార్త మే 18**



రాయపర్తి : కేంద్రంలో మోడీ అసమర్థ ఆర్థిక విధానాల పాలన ఫలితమే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపు నిర్ణయమని పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు;ఏంతుంటే మోడీ మరోసారి ధరలను ఉంచడం తమ దుర్మార్గాన్ని చాటుకున్నాడు పేదలను ఆర్థికంగా ఆదుకోవాల్సినా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ చర్యలు చేపట్టక పోగా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వల్ల అన్ని వర్గాల ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలను మోడీ ప్రభుత్వం వీడనాడి పేదల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పాలన కొనసాగించకుంటే అన్ని వర్గాల ప్రజలను వామపక్ష పార్టీలు చైతన్యం చేసి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించెంతవరకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అన్ని వర్గాల ప్రజలు సమరశీల మిలిటెంట్ పోరాటాల ద్వారానే మోడీ పెంచిన డిజిలు పెట్రోలు ధరలను తగ్గించేంతవరకు ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు

## యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యం

**మే 18 ప్రభాతవార్త హన్మకొండ టౌన్**





99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఉదయం నిర్వహించిన 5కే మారథాన్ రన్‌ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జేఎన్ స్టేడియం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు నిర్వహించిన ఈ మారథాన్‌లో యువత, క్రీడాకారులు, విద్యార్థులు, వాకర్స్, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్య చైతన్యం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సింహరావు, డివైఎస్‌వో ప్రశాంత్, డీపీఆర్‌వో ఆయూబ్ అలీ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు




## నేలతల్లి ఆరోగ్యమే లక్ష్యం

**..యూరియా తగ్గించండి, దిగుబడి పెంచండి..పంగిడిపెల్లిలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు.**

**.కమలాపూర్: ప్రభాత వార్త.**

వానాకాలం సాగుకు రైతులను సన్నద్ధం చేసే లక్ష్యంతో సోమవారం పంగిడిపెల్లి గ్రామ పంచాయతీ భవనంలో వ్యవసాయ కళాశాల, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ‘రైతు ముంగిట శాస్త్రవేత్తలు’ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సులో సేద్య పరిజ్ఞాన శాస్త్రవేత్త ఎ. సతీష్ మాట్లాడుతూ రైతులు యూరియాను అవసరానికి మించి వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల భూసారం పెరుగుతుందని, నీటి వినియోగంలో పొదుపు పాటించే ఆధునిక పద్ధతులను అలవర్చుకోవాలని వివరించారు. పంట మార్పిడి చేయడం వల్ల తెగుళ్ల బెడద తగ్గి దిగుబడి పెరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. వృక్ష వ్యాధి శాస్త్రవేత్త యశస్వినీ మాట్లాడుతూ వరి, పత్తి, మిరప తదితర పంటలకు ఆశించే చీడపీడలు, తెగుళ్లను గుర్తించే విధానం, సకాలంలో తీసుకోవాల్సిన నివారణ చర్యలను తెలిపారు. రసాయన మందులకు బదులు జీవ నియంత్రణ పద్ధతులు పాటిస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని, మిత్ర పురుగులను కాపాడుకోవాలని సూచించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి బి.వేణు,వ్యవసాయ విస్తరణ అధికారి జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఎరువుల యాజమాన్యం, నేల పరీక్షల ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న జనుము, జీలుగా పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని, వివిధ పథకాల ద్వారా లభించే సబ్సిడీల వివరాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి.కళ్యాణి యుగంధర్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ప్రగతిశీల రైతు సాంబయ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ఆదర్శ రైతులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు

## 5కే రన్ మారథాన్ 2కె వాక్‌థాన్ నిర్వహణ

**ధర్మసాగర్, మే 18 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ థీమ్ కింద సోమవారం ఉదయం 5కే రన్ మారథాన్, 2కె వాక్‌థాన్ నిర్వహించారు. ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ అధ్యక్షతన ఉదయం 8 గంటలకు ధర్మసాగర్ బస్టాండ్‌లోని అమరవీరుల స్థూపం నుంచి పోలీస్ స్టేషన్ వరకు కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ కుమార్, ఎస్సై జానీ పాషా, ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు.యువత ఉదయం త్వరగా లేవడం అలవాటు చేసుకోవాలని,ప్రతిరోజూ వ్యాయామానికి సమయం కేటాయించాలని సూచించారు. క్రమబద్ధమైన జీవనశైలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని,మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. అనంతరం యోగా ఇన్స్ట్రక్టర్ ప్రఫుల్ల కుమార్ ఆధ్వర్యంలో యోగాసనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొంత కొమురమ్మ, హౌసింగ్ పీడీ, వార్డ్ సభ్యులు, ధర్మసాగర్ గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి,స్థానిక యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న - ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సమీక్ష

**- ఓపీఎంఎస్ ఎంట్రీలు ఎప్పటికప్పుడు నమోదుచేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై జిల్లాకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నిబ్యాగుల నిల్వలు, హమాలీల అందుబాటు, గోదాములసామర్థ్యం, రవాణా తదితర వివరాల గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 19,450మంది రైతుల నుంచి 1,05,012మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే 97,872మెట్రిక్ టన్నులను మిల్లులకు తరలించడం జరిగిందని, అలాగే 14,190మంది రైతుల ఖాతాల్లోకి రూ.175.32కోట్లు జమచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 79,150మెట్రిక్ టన్నులు కొనుగోలుచేసిన ధాన్యంవివరాలను ఓపీఎంఎస్‌లో నమోదు చేయడం జరిగిందనీ, ఇప్పటివరకు మిల్లులవద్ద ఆగిఉన్న లారీలు 118కాగా, మొత్తం 572మంది హమాలీలు ఉన్నారన్నారు. జిల్లాలో కొనసాగుతున్న మొక్కజొన్న, ధాన్యంకొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ మిల్, కేంద్రంవారీగా కొనుగోలు వివరాలు, మిల్‌లకు తరలించిన ధాన్యం వివరాలు అలాగే మిల్‌లవద్ద ఎంత అన్‌లోడింగ్ పెండింగ్ ఉందన్న అంశాలపై కలెక్టర్ క్షుణ్ణంగా రివ్యూ చేశారు. ఇప్పటివరకు 267వాహనాలు అందుబాటులో ఉన్నాయని రవాణా, అన్‌లోడింగ్‌లో జాప్యం జరగవద్దన్నారు. అవసరం అయితే తహసీల్దార్ల సహాయం తీసుకోవాలన్నారు. మిల్లర్లు అదనపు గోదాములను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలుకేంద్రాల్లో అన్ని మౌళికవసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలుకేంద్రాలకు రైతులు తీసుకువస్తున్న మొక్కజొన్న, వరిధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకంవేసి వెంటనే కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో గన్నిబ్యాగుల కొరత తలెత్తకుండా తగిననిల్వలు ఉంచాలని, అవసరమైతే అదనపు గన్నిబ్యాగులను వెంటనే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులు ధాన్యంతీసుకువచ్చిన తర్వాత గన్నిబ్యాగుల కొరత కారణంగా వేచిఉండాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టంచేశారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన ఓపీఎంఎస్ నమోదును ఎప్పటికప్పుడు చేయాలన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరుపట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, జిల్లా మార్కెటింగ్ అధికారి రామకృష్ణ, డీసీఎస్ఓ సురేష్‌రెడ్డి, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ అధికారి అంబికాసోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## సేవాదళ్ కమిటీ కోసం దరఖాస్తుల స్వీకరణ



జనగామ, మే 18 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తలపాత్ర ఎంతో కీలకమని డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అన్నారు. సోమవారం డీసీసీ కార్యాలయంలో జిల్లా సేవాదళ్ కమిటీ నిర్మాణంకోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ అధ్యక్షతన నిర్వహించగా, కార్యక్రమానికి సేవాదళ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధన్వంతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో సేవాదళ్ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పార్టీపట్ల నిబద్ధత, క్రమశిక్షణ సేవాభావంతో పనిచేసే యువత ముందుకు వచ్చి సేవాదళ్‌లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పారుపల్లి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గుగులోతు కిషన్, నియోజకవర్గ ఇన్‌చార్జి బిర్రు సత్యనారాయణ, జనగామ బ్లాక్ అధ్యక్షులు లింగాల వెంకట్‌రెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షులు మంకెన మోహన్‌రెడ్డి, శివరాత్రి పర్వరాములు, పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల జ్ఞానాన్ని యువతరం అందుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



జనగామ, మే 18 ప్రభాతవార్త :

వయోవృద్ధుల ఆదరణకోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేకచర్యలలో ఒకటి ప్రణామ్ మల్టి సర్వీస్ డేకేర్ సెంటర్ అని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. ప్రభుత్వం సౌజన్యంతో రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రణామ్ సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్‌ను సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డేకేర్ నిర్వహణకు ముందుకు వచ్చిన రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ కార్యవర్గ సభ్యులను కలెక్టర్ అభినందించారు. ఈసెంటర్‌లో వయోవృద్ధులు చదువుకోడానికి వార్త పత్రికలు, వార్తలుచూడటానికి టివి సౌకర్యం ఉంటుందని, అలాగే క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నీస్ తదితర ఆటలు ఆడుకునే సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. చక్కని నూతన భవనంలో సెంటర్‌ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ ఇంకామీకు కావలసిన ఇతర అవసరమైన సౌకర్యాలకోసం తమదృష్టికి తీసుకురావాలన్నారు. వయోవృద్ధులకు ప్రభుత్వంకల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డా.డి.లవకుమార్‌రెడ్డి డేకేర్ సెంటర్ పనివిధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డేకేర్ సెంటర్ సూపరింటెండెంట్ కన్న పరశురాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.మల్లికార్జున రావు, రెడ్‌క్రాస్ సొసైటీ నాయకులు డా.ఎల్.లక్ష్మీనారాయణ నాయక్, అల్లాడి ప్రభాకర్‌రావు, క్రిష్ణ జీవన్ బజాజ్, జైన రమేష్, రజనీ, క్యాథరిన్, సీనియర్ సిటిజన్స్ సంఘాల నాయకులు తీగల సిద్దిమల్లయ్య, టి.వెంకట మల్లారెడ్డి, రామస్వామి, అంబటి రాజయ్య, దూడల రమేష్, ఏకనాథ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఐదవ రోజైన సోమవారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 590మంది విద్యార్థులకు గాను 34మంది పరీక్షకు గైర్హాజరు కాగా 556మంది విద్యార్థులు (94.23శాతం) హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 215మందికి గాను 23మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 192మంది విద్యార్థులు (89.30శాతం) హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించిన ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షలకు గాను జనరల్ పరీక్షలకు 212మంది విద్యార్థులకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 207మంది విద్యార్థులు పరీక్షలకు(97.64శాతం) హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్షలకు 66మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 62మంది విద్యార్థులు (93.93శాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని పలుపరీక్షా కేంద్రాలను డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి, డెక్ సభ్యులు సునంద, కృష్ణయ్య, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. సోమవారం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో తెలియచేశారు.

# రెడ్‌క్రాస్ సేవలు పెంచేందుకు వీలుగా సభ్యులసంఖ్య పెంచాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**




జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త :

సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడంలో ప్రత్యేకించి రక్తలేమీ లాంటి క్లిష్ట సమయాలలో సేవచేసే రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తరించేందుకు అనువుగా సభ్యులసంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటి జనగామ ప్రెసిడెంట్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. జనగామ రెడ్‌క్రాస్ సొసైటీ సోమవారం ఏర్పాటు చేసిన కొత్త సభ్యుల చేర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేవాభావం ఉన్న ప్రతివయోజనులైన ప్రతీ స్త్రీ, పురుషులు రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులుగా చేరాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఏర్పడి దశాబ్దకాలం గడిచిన ఈ జిల్లాలో రెడ్‌క్రాస్ సేవలు విస్తృత పరచడం అవసరంఅని, ఎక్కువమంది సభ్యులు ఉంటే ఎక్కువ సేవలు చేయవచ్చు అన్నారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో రెడ్‌క్రాస్ సొసైటీల నూతన కార్యవర్గములను ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభించనున్నారని, జూన్ 15లోగా సభ్యులుగా చేరేవారికి ఇందులో పాల్గొనే అవకాశం ఉందని, సభ్యులుగా చేయాలనుకునే వారు ఈలోగా చేరాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్‌షాలోం, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డా.డి.లవకుమార్‌రెడ్డి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.మల్లికార్జున రావు, కార్యదర్శి కన్నపరశురాములు, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు డా.లక్ష్మీనారాయణ నాయక్, అల్లాడి ప్రభాకర్‌రావు, క్రిష్ణ జీవన్‌బజాజ్, పేర్వారం ప్రభాకర్, టి.వెంకట మల్లారెడ్డి, తీగల సిద్దిమల్లయ్య, క్యాథరీన్, అంబటి రాజయ్య దూడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడాస్ఫూర్తికై టుకే రన్

తరిగొప్పుల, మే 18 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తరిగొప్పుల మండలకేంద్రంలో సోమవారం యువజన, క్రీడలు, పర్యాటక వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా నిర్వహించిన 2కె రన్‌ను మండల అభివృద్ధిశాఖ, విద్యాశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రధాన కూడలి మీదుగా సోమవారం ప్రారంభించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎస్ఐ జి. శ్రీదేవి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రగతి ప్రణాళికలో యువతతోపాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధశాఖల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండలపరిధిలోని యువకులు, క్రీడాకారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

**నర్సంపేట,మే 18,ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందని ఒకటవ వార్డ్ కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ 16వ వార్డు కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్‌లు అన్నారు. నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,మండల విద్యాధికారి కొర్ర సారయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్లు మేఘన శ్యామ్‌రాజ్,బానోత్ నవీన్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం ప్రభుత్వం సదుపాయాలతో పాటు ఉచిత బోధన సామాగ్రి, పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా



ప్రభుత్వ పాఠశాలలోనే బడీడు పిల్లలందరినీ నమోదు చేయాలని సూచించారు. నర్సంపేట మండల విద్యాధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉంటుందని, ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించి ఫీజుల రూపంలో ఆర్థికంగా నష్ట పోవద్దని స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని సదుపాయాలతో కూడిన విద్య లభిస్తుందన్నారు. మారుతున్న పరిస్థితులను బట్టి సాంకేతికపరమైన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించుటకు డిజిటల్ తరగతుల బోధన లభిస్తుందన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. 16వ వార్డులో విద్యార్థులను నమోదు చేసుకొని మూతబడిన పాఠశాలను తెప్పించుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులను నమోదు చేసినట్లయితే ఉపాధ్యాయుడుని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాంబయ్య, హెచ్‌ఎం ఎస్కే. సర్దార్, ఉపాధ్యాయులు చంద్రమోహన్, కనకరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

**నల్లబెల్లి, మే 18, ప్రభాతవార్త**

వలసలు తగ్గించేందుకు నాటి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సద్వినియోగపరుచుకొని వేగవంతం చేయాలని మండలంలోని రంగాపరం గ్రామ సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు పిలుపునిచ్చారు. గ్రామ సమీపంలో ఉన్న ఊర చెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించడంతోపాటు కూలీలకు సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి కూలీలకు తాగునీరు నీడ ప్రథమ చికిత్స కిట్టు వంటి ప్రాథమిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తరచూ ఓ ఆర్ ఎస్ ద్రావణం తాగడం ద్వారా వడదెబ్బకు గురికాకుండా ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు. చట్టబద్ధత కలిగిన ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగపరచుకొని వలసలను నిర్మూలించి గ్రామాభివృద్ధికి తోడ్పడడంతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయని ఆమె గుర్తు చేశారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీ తప్పనిసరిగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోనే నల్లబెల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం ముందు వరుసలో ఉండాలని ఆమె కోరారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయడంతో పాటు తాగునీటి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉపాధి హామీ పనులు కేవలం పనులకే పరిమితం కాకుండా కూలీల ఆరోగ్యం భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సౌకర్యాలు ఏర్పరచడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు ఆశా వర్కర్ శనిగరం లత ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్ ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చెన్నారావుపేట,మే 18,ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఉప్పరపల్లి,కోనాపురం గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల సంస్థ ద్వారా, సహకార శాఖ వారి ఆధ్వర్యంలో ఈ వరి కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతకింది వంశీ, సీఈఓ చిట్టె రవి, డైరెక్టర్ ఎడ్ల మంజుల నారాయణరెడ్డి,కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్,ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనితమొగిలి, ఏఈఓ శశి కుమార్,సెంటర్



ఇంచార్జ్ మాసాడి రమేష్,జంగిలి ప్రవీణ్ హాజరయ్యా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరు గ్రామాల రైతులు ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియం చేసుకోవాలని కోరారు. అలాగే ఏ గ్రేడ్ వరి మద్దతు ధర కింటాకు 2389 రూపాయలు,బి గ్రేడ్ వరి మద్దతు ధర కింటాకు 2469 రూపాయలతో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల ఉప సర్పంచ్లు మండల నరసింహారావులు, మంతుర్తి అన్వేష్,వార్డు సభ్యులు ఉప్పరపల్లి లింగమూర్తిచారి,కొల్లూరి మల్లయ్య, వట్టి తిరుపతి రెడ్డి, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అనుముల రవి,నాయకులు ఆవుల రాములు, కల్లేపు రాజశేఖర్,అందే వెంకట్రాములు,వట్టే శ్రీను, సొసైటీ సిబ్బంది శ్రీను, సలీం,రాఘవులు రైతులు రహిమోదీన్, సాంబయ్య, ప్రభాకర్, రాజు, సునీల్, రంజిత్, ఇరు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఏ కులాలు మేల్కొనండి

**నర్సంపేట,మే 18,ప్రభాతవార్త**

బీసీ ఏ కులాలు మేల్కొనండి,జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించండని తెలంగాణ బిసి ఏ హక్కుల పరిరక్షణ సమితి కోశాధికారి,తెలంగాణ గంగపుత్ర యువత అధ్యక్షులు అంబటి సుధాకర్ అన్నారు. బిసి ఏ కులాలను, గంగపుత్రులను జాగృతం చేయడంలో భాగంగా నర్సంపేట గంగపుత్ర సంఘానికి హాజరై నర్సంపేట గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గంగపుత్ర జాతీయులు మేల్కోవాల్సిన అవసరం ఉందని అనాదిగా మన



కులం నిరాదారాణాకు గురవుతున్నదని ఇప్పటికే ముదిరాజులు మన కులాన్ని ఐజాక్ చేశారని చేపలు పట్టుట గంగపుత్రుల కులవృత్తి,తాత ముత్తాతల నుండి చేపలు పట్టుకొని జీవిస్తున్న వాళ్ళము మనమైతే చెరువులలో మనకు సభ్యత్వం లేకుండా చేశారని,ప్రభుత్వం చేపల చెరువులలో సభ్యత్వాలు చెరువులపై హక్కులు మనకే కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్,జీజుల సాగర్,మేదరబోయిన సత్యనారాయణ,అంకాల సుదర్శన్,అంకాల మల్లికార్జున్,పూస యాకాంబరం,తదితరులు పాల్గొన్నారు.




## క్యాన్సర్ బారి నుండి మండల ప్రజలను రక్షించండి



**నర్సంపేట,మే 18,ప్రభాతవార్త**

క్యాన్సర్ బారి నుండి మండల ప్రజలను రక్షించండి ప్రజా వాణిలో ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. సోమవారం నర్సంపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండలాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను అరికట్టి క్యాన్సర్ బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు గిరిగాని సుదర్శన్,రాజశేఖర్‌లు మాట్లాడుతూ అతి పలుచని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్,బిర్యానీ కవర్లలో ఘన,ద్రవ వేడి వేడి ఖిటీ ఖి సాంబార్,ఆహార పదార్థాలు తినడం,త్రాగడం వల్ల జీర్ణ సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయని నిపుణులైన డాక్టర్లు తెలియజేస్తున్నారని వారు అన్నారు. మండలాల్లో ఉన్న ఉన్న ఫంక్షన్ హాల్స్,టెంట్ హౌస్‌లలో సిరామిక్,స్టీల్ గ్లాసులు ఉండేటట్లు తగు చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. వినతి పత్రానికి స్పందించిన ఆర్డిఓ ఉమారాణి మాట్లాడుతూ సంబంధిత మండలాల అధికారులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ కొరకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టుతామని ప్రత్యామ్నాయ మార్గాలు కూడా చూపెట్టి ప్రజా ఆరోగ్యాన్ని రక్షిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాల సంబంధితశాఖల అధికారులు,సేవా సంస్థ ఆర్గనైజర్ వెంకటాచారి పాల్గొన్నారు.

## అన్నదాతలను ఆదుకోండి -అంబటి శ్రీనివాస్



**నర్సంపేట,మే 18,ప్రభాతవార్త**

పంట దిగుబడికి సరిపోయే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలని టైంకు హమాలీలు రాక,ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ లేక,రోజుల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని,మరి కొంతమంది రైతులు దిక్కు తోచక ఎంతో కొంతకు ప్రైవేట్ వాళ్లకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. ఇది గాక అప్పుడప్పుడు వచ్చే వడ గాలులు వానలు రైతుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బందిని పెంచి ట్రాన్స్పోర్ట్ ఎప్పటికప్పుడు జరిగేటట్టు చూడాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఒక ప్రక్క మక్కజొన్న రైతుల బాధలు ఇట్లా ఉండగానే వరి పంట కూడా వస్తుందని వరి ధాన్యం కొనుగోలు కోసమైనా అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు తెరవాలని రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్,కార్యదర్శి వెలిశాల రాజేష్,రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్ బోనగాని రవీందర్, జిల్లా నాయకులు గుంటి సంజీవ, ఎండి సంధాని, సోల్తి సాయి కుమార్, రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

# క్రీడల శాఖ ఆద్వర్యంలో 5కే రన్

**భూపాలపల్లి, మే18, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి కేంద్రంలో 99 డేస్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆద్వర్యంలో 5కే రన్‌ను సోమవారం నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపోందించటంతో పాటు శారీరక దృడత్వాన్ని, ఆలోచనా శక్తిని అభివృద్ధి చేస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, పోటీతత్వం పెంపోతాయని, యువత ప్రతి రోజు క్రీడల్లో పాల్గోనాలని కోరారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తూ యువత ప్రతిభను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరిక్రిష్ణ, జిల్లా క్రీడల అధికారి రఘు, డీసీసీ అద్యక్షుడు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కోంరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

### సమ్మర్ క్యాంపును ప్రారంభించిన ఎంఎల్ఎ....

భూపాలపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌ను సోమవారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన క్రీడలను ఎంచుకొని రాణించాలని, ఈ సమ్మర్ క్యాంపులను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరైన శిక్షణ ద్వారా ఉన్నతమైన శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షించారు.

### వరి కోనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంఎల్ఎ..

భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపల్లి గ్రామంలో ఫ్యాక్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంను ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. రైతులు తీసుకువచ్చే వరి ధాన్యంను తేమ శాతం వచ్చిన వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జీలను సూచించారు. అలాగే ఎటువంటి కోతలు లేకుండా అధికారులు పారదర్శకంగా కొనుగోల్లు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కోనుగోళు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు పునరుద్దరణ

**ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి పి రాజేందర్**

**భూపాలపల్లి, మే18, ప్రభాతవార్త**



సింగరేణిలో గతంలో మాదిరిగానే మెడికల్ బోర్డు నిర్వహణ కొనసాగించటం జరుగుతుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి పసునూటి రాజేందర్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో సోమవారం బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బి మధుకర్‌రెడ్డితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిలకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ వివరించటం జరిగిందన్నారు. అదే విధంగా సింగరేణి సీఎండీ బుద్దప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ గౌతమ్ పోట్రు లతో సమస్యలను వివరించగా సానుకూలంగా స్పందించారని, త్వరలో సమస్యలకు పరిష్కారం వస్తుందని అన్నారు. మెడికల్ బోర్డును జూన్ నెల చివరి మాసం లోపు పూర్తి చేయటం జరుగుతుందని, మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్‌లకు నియామక పత్రాలను పంపిణీ చేసేందుకు హామీ ఇవ్వటం జరిగిందన్నారు. కార్మికులకు పెర్క్‌పై ఇన్‌కంటాక్స్‌ను రద్దు చేయటం, సోంతింటి పధకంను అమలు చేయటంతో పాటు ప్రతి ఉద్యోగికి 250 గజాల స్థలంతో పాటు 20 లక్షణ వడ్డీలేని రుణంను అందజేసేందుకు అంగీకారం లభించిందని అన్నారు. మారుపేర్ల విషయంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించుటకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని, సింగరేణిలో నూతన గనులను చేపట్టడంతో పాటు పెండింగ్ బకాయిల చెల్లింపు విషయంలో సత్వరమే చర్యలు తీసుకునేందుకు రేవంత్ సర్కార్ సిద్దంగా ఉందన్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యలను పరిష్కరించటం కోసం అసెంబ్లీలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు తన గళంను విప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినందున కార్మికుల పక్షాన దన్యావాదంలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో మహిళా అద్యక్షురాలు మద్దినేని శేషారత్నం, డిప్యూటి జనరల్ సెక్రటరీ రత్నం సమ్మిరెడ్డి, షేక్ హుస్సేన్, నాయకులు రాజేష్‌రాకూర్, రవికిరణ్, కుమరస్వామి, మండల శ్రీనివాస్, మదిర కోమురయ్య, రాములు, అప్పం రాములు, రాజకిరణ్, దాసరి శ్రీనివాస్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అద్యక్షులు శ్రీపతి ప్రభాకర్, గట్టు రాజు, సంగం శ్రీనివాస్, బేరి రాజయ్య, అజీం, దుర్గయ్య, జహీద్, సదానందం, బానయ్య, మల్లయ్య, కంకణాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# కేటికే ఓసీపీ ౦2లో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

**భూపాలపల్లి, మే18, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఉపరితల గనిలో మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు ఈనెల 18 నుండి సింగరేణి వ్యాప్తంగా మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలను నిర్వహించాలనే ఆదేశాల మేరకు కేటికే ఓసీపీ 02లో జరిగిన సమావేశంకు ఎస్ఓటుజీఎం కవీంద్ర ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ దేశ పారిశ్రామికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని, సంస్థ పురోగతి సాధించాలంటే ప్రతి ఉద్యోగి సమిష్టి కృషి, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించాలన్నారు. సింగరేణి సంస్థ అభివృదినద ప్రతి ఉద్యోగి వ్యక్తిగత అభివృద్దితో ముడిపడి ఉందని, ఉద్యోగులను తమ లక్ష్యాలను సాధించటం కోసం పనిచేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సమిష్టి కృషి అవసరమని, ఇందుకు ప్రతి ఒక్క ఉద్యోగి సహకారం అందించాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, వాటికి అనుగుణంగా ప్రణాళికలను సమర్ధవంతంగా అమలు చేయటంలో ప్రతి




ఉద్యోగి భాగస్వామి కావాలని కోరారు. నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణ కోసం ఉద్యోగులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జోతి, పీఓ శ్యాంసుందర్, డీజీఎం రాజేశ్వర్, కృష్ణప్రసాద్, రాజారావు, రమాకాంత్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఐఎన్‌టియుసి వైస్ ప్రసిడెంట్ మదుకర్‌రెడ్డి, సీఎంఓఏఐ ప్రసిడెంట్ నజీర్, పర్సనల్ ఆఫీసర్ ఎస్ సాదన్ తదితరులు పాల్గోన్నారు.

## జయశంకర్ వార్త

# సీఎం కమిటీ వేయటం పట్ల హర్షణీయం

**భూపాలపల్లి, మే18, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవటం కోసం కమిటీ వేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్‌రెడ్డి ప్రకటించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి జీవో నెంబర్ 679 ద్వారా కమిటీని కే కేశవరావు అద్యక్షతన ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కమిటీల పేరు మీద కాలయాపన చేయకుండా ఉద్యమకారులను గుర్తించి జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయటంతో పాటు ప్రతి నెల 25 వేల పెన్షన్, ప్రతి ఒక్కరికి 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల రుణంతో పాటు ఉచిత బస్, వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు యాదండ్ల గట్టయ్య, నాయకులు గోపరాజు సాంబలక్ష్మి, బొమ్మెర రాజేశ్వరీ, పైడిపల్లి రమేష్, మేకల సంపత్, క్యాతరాజు సాంబమూర్తి, బండారి రవి, బట్టు రవి, గీస సంపత్, గాదం సమ్మయ్య, ఎద్దు పుష్ప, వాసాల స్వప్న, పుట్టపాక స్వప్న, యాళ్ల సురేందర్ తదితరులు పాల్గోన్నారు.

# రైస్ బిల్డర్లు త్వరగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి..

## కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి ...

## భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు

**గణపురం, మే 18, ప్రభాత వార్త** గణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాల



నుండి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకొని కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డి.ఎస్.పి సంపత్ రావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైస్ మిల్లులను పరి శీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. మిల్లుల వద్ద బస్తాలు దిగుమతి కాక వాహనాలు ఇక్కడే ఉంటున్నాయని. త్వరగా దిగుమతి చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కాంట కావడంతోనే మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యం బస్తాలను కటింగ్ లేకుండా తీసుకోవాలన్నారు. ట్రాన్స్ పోర్ట్ సమస్య లేకుండా వాహనాలు సకాలంలో వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. కొందరు మిల్లర్లు దిగుమతి చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అలాంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. రైతులు కూడా మిల్లు నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ కరుణాకర్ రావు. ఎస్సై అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌తో కలసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని వారికే న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఒకవేళ సమస్య తిరస్కరణకు గురైతే దానికి గల కారణాలను అర్జిదారునికి లిఖితపూర్వకంగా తెలియజేయాలన్నారు. ప్రజావాణిలో ధరణి సమస్యలు, ఆసరా పెన్షన్‌లు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, భూ వివాదాలు తదితర సమస్యలపై 132 వినతులు రాగా వాటి పరిష్కార నిమిత్తం సంబందిత శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొక్కజోన్న, ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే సంబందిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువజన క్రీడా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి జిల్లా వ్యాప్తంగా షెడ్యుల్ ప్రకారం కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పురుషోత్తం, మధుసూదనరాజు, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని గిడ్డంగులకు తరలించాలి

### -జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్

**బయ్యారం,మే18,ప్రభాతవార్త:**



కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన గిడ్డంగులకు తరలించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సూచించారు. సోమవారం మండలంలోని నామలపాడులోని పోలీస్ చెక్‌పోస్ట్‌ను, మండలకేంద్రంలోని సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి కాంటాలు నిర్వహించిన ధాన్యం, స్టాక్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. రైతులు కాంటాలు నిర్వహిం చిన ధాన్యం బయటకు తరలించడంలో వాహనాల కొరతతో ఇబ్బందులు పడుతున్నట్లు ఎస్పి దృష్టికి తీసుకరాగా మరిన్ని వాహనాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే తరలించాలని సొసైటి సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలింపులో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం సిఈవో పనితీరు, ధాన్యం తరలింపు పట్ల నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేశాకరు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, తహ శీల్దారు నాగరాజు, సీఐ రవీందర్, సొసైటి సీఈవో సురేందర్, ఆర్.ఐ ఉపేందర్, సి బ్బంది సతీష్, గణేష్, రైతులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మరిపెడ,మే18,ప్రభాతవార్త:**



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో 20సంవత్సరాల క్రింత పదోవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం ఎంత దూరం చేసినా పాఠశాల అనుబంధం మాత్రం ఎప్పటికీ చెరగదని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఎంతోకాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగాణం సందడి వాతావరణంతో నిండిపోయింది. ఒకప్పుడు కలసి చదివిని తరగతి గదులు, ఆడుకున్న మైదానాలు, చిన్ననాటి అల్లర్లు అన్ని ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి. గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, జ్ఞాపికల అందజేత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, రామచంద్రయ్య, అశోక్, విశ్వనాథ్, వీరన్న, మోమిన్, రమేష్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి రన్‌తో క్రీడా సందడి

**మరిపెడ,మే18,ప్రభాతవార్త:**




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మరిపెడలో క్రీడా వారోత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహం నుండి కార్గిల్ సెంటర్ వరకు ప్రత్యేక 2కే రన్ నిర్వహించారు. ఈ రన్‌లో సిఐ పవన్‌కుమార్‌తో కలసి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్‌రెడ్డి పాల్గొని యువతకు క్రీడా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో అవసరమని పెర్కొన్నారు. యువత రోజువారి జీవితంలో వ్యాయామం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కాలం సునిత రవీందర్‌రెడ్డి, ఎస్సై సతీష్, మున్సిపల్ కమిషనర్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం

**బయ్యారం,మే18,ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొత్తపేటలో సనప పొమ్మయ్య, ఉక్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనరల్‌బాడి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయన్నారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని కార్మికుల హక్కులను కేంద్రప్రభుత్వం కాలురాస్తోందని ఆరోపించారు. కార్మిక చట్టాల అమలు కోసం ప్రజలు మరోసారి పోరాటాలకు సిద్దం కావాల్సి ఉందన్నారు. దేశ ఖనిజ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పగి స్తున్నారని ప్రజా సంపదను కాపాడుకోవడానికి ఎర్ర జెండా నాయకత్వంలో ప్రతి ఘటన ఉద్యమాలు అవ సరం అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని రోళ్లపాడు చెరువు నుండి ఇల్లందు, బయ్యారం చెరువులకు మళ్లించి వేలాదిమంది రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించాలని కోరారు. అదేవిధంగా బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత గిరిజన, ఆదివాసి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. పోడుభూములకు పట్టాలు ఇవ్వాలని, అటవీ అధికారుల దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం గ్రామంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో కవిత, దేవెందర్, అంజయ్య, రామచంద్రు, బుజ్జయ్య, నారాయణ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధికూలీని పరామర్శించిన నాయకులు

**గార్ల,మే18,ప్రభాతవార్త:**



ఉపాధిహామి కూలీలు పనులు చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాము కాటుకు గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముత్తి తండా గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బానోత్ సెట్‌రాంను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్, నాయకులు సోమవారం పరామర్శించారు. సెట్‌రాం ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ హన్మంతరావును అడిగి తెలుసుకున్నారు. పాముకాటుకు గురైన ఉపాధి కూలీ సెట్‌రాంను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితుడు కొలుకునే వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఆరోగ్య చైతన్యానికి 2కే రన్ దోహదం చేస్తుంది

**చిన్నగూడూరు,మే18,ప్రభాతవార్త:**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణంలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో 2కే ర్ నిర్వహించగా ఎసైన కుశ కుమార్ పాల్గొని జెండా ఊపి




ప్రారంభించాడు. ప్రజలలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2కే రన్‌లో యువత, ఉద్యోగులు, అధికారులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రజిని, ఎంఈవో రవికుమార్, ప్రవీణ్‌కుమార్, భాస్కర్, సర్పంచ్‌లు రమేష్, కమలాకర్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌ల పంపిణీ

**మహబూబాబాద్ టౌన్,మే18,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ చేశారు. సోమవారం రోటరిక్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, సిఐ రఘుపతిరెడ్డి, రోటరీక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు, వద్దుల సురేందర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఎవరిమీద ఆధారపడకుండా తమకాళ్లపై తాము నిలబడే విధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. మహబూబాబాద్ ప్రాంతంలో విద్యార్థులకు టీవీలు, ల్యాప్‌టాప్‌లు, బెంచీలు, విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు, రీయుసబుల్ శానిటరీ ప్యాడ్స్, వాటర్ ప్లాంట్‌లు, యువత ఉపాధి గేదెలు, కృత్రిమ కాళ్లు, చేతులు, వినికిడి యంత్రాలతో పాటు గత పెద్దెనమిది ఏండ్లుగా రోటరీక్లబ్ సేవలు విస్తరించాయని తెలిపారు. అనంతరం డిఎస్పి, సీఐలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జంగాల విజయ్‌కుమార్, బిక్కి వెంకటేశ్వర్లు, తోర్నాల నగేష్‌కుమార్, శంతన్‌రామరాజు, గిరిధర్ గుప్తా, నాగేందర్, నాగేశ్వరరావు, మోహన్‌రెడ్డి, లక్ష్మినర్సింహరావు, సత్యం, నర్సింహరావు, వెంకన్న, రమేష్, మంగపతిరావు, శ్రీనివాస్, వెంకన్న, శ్రావణ్, లబ్దిదారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత ఉండాలి...

### -జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

*కాటారం, మే 18, ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కాటారం మండలంలోని అన్నపూర్ణ రైస్ మిల్లు, జంగేడు లోని పిఏసీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లుల్లో ధాన్యం దిగుమతులు, నిల్వలు, నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాల అమలు తదితర అంశాలను





క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లులో నిల్వ ఉంచిన ధాన్యం స్టాక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాల్సి న అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని మిల్లర్లకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే అన్‌లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, వాహనాలు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అక్నాలెడ్జ్‌మెంట్‌లను వెంటనే క్లియర్ చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను మిల్లర్లు ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ధాన్యం నిల్వ, రవాణా, రికార్డు నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో ట్యాబ్ ఎంట్రీల ప్రక్రియను ప్రతిరోజూ క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన 100 శాతం ట్యాబ్ ఎంట్రీలు 24 గంటలలోపు నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి అవాంతరాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ గడ్డం వంశీకృష్ణకు సరస్వతి నది అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రిక అందజేత

### -హైదరాబాద్‌లో కలిసిన ఆలయ ఈఓ మహేష్, వేదపండితులు

*మహదేవపూర్, మే 18, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. త్వరలో ప్రారంభం కానున్న ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సరస్వతి నది అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రికను ఆయనకు అధికారికంగా అందజేశారు. ఈ పుష్కరాల మహోత్సవానికి తరలిరావాలని ఎంపీని కోరారు. ఎంపీ వంశీకృష్ణ పుష్కరాల ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటూ, ఆహ్వానించినందుకు ఆలయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాళేశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ప్రముఖ వేదపారాయణదారుడు వైకుంఠ పండా పాల్గొనగా వేదపండితులు ఎంపీ వంశీకృష్ణకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇనుగుర్తిలో ఉరకలెత్తిన ఉత్సాహం..

### అట్టహాసంగా ప్రజా రన్ ప్రగతి పాలన ప్రజా పాలన 99 రోజుల వేడుకల్లో

### పరుగుల పండగ

### యువత అడుగులే దేశానికి వెలుగులన్న ఎస్సై కరుణాకర్

*ఇనుగుర్తి, మే 18, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రగతి పాలన ప్రజా పాలన 99 రోజుల వేడుకలు ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానికంగా నిర్వహించిన ప్రజా రన్ కు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు, ముఖ్యంగా యువతీయువకులు ఒకే తాటిపైకి వచ్చి



భారీ సంఖ్యలో పాల్గొనడంతో ఇనుగుర్తి పురవీధులు పరుగుల పండగను తలపించాయి. మండల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పరుగు తీస్తూ యువకులు చేసిన ప్రగతి నినాదాలతో ఇనుగుర్తి మార్మోగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పార్థసారధి మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాలు కేవలం పాలకులవి మాత్రమే కావని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే అవి విజయవంతం అవుతాయని స్పష్టం చేశారు. ఇనుగుర్తి మండలాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని, యువత తమ ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహిస్తూనే మండల అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ.. యువత అడుగులే దేశానికి వెలుగులు అని అభివర్ణించారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఇలాంటి క్రీడా స్ఫూర్తిని, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజా రక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, గుజ్జునూరి శ్రీకాంత్, రహీం, మంకాళి సలీం, నద్దునూరి ప్రశాంత్, దేవులపల్లి వెంకన్న, సట్ల బిక్షపతి, బూర రజనీకాంత్, గబ్బిటి సురేష్, కిరణ్, పసునూరి జంపయ్యలతో పాటు ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, క్రీడాకారులు, చిన్నారులు, స్థానిక యువకులు తదితరులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# భారాస నాయకుడు పింగిలి శ్రీనివాస్‌కు మాతృవియోగం....

### రాధమ్మ భౌతికకాయానికి ప్రముఖుల ఘన నివాళి..

### వద్దిరాజు కిషన్ పరామర్శ

*ఇనుగుర్తి, మే 18, ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన భారాస కీలక నాయకుడు, మాజీ ఎంపీటీసీ పింగిలి శ్రీనివాస్ మాతృమూర్తి పింగిలి రాధమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆమె మరణంతో ఇనుగుర్తిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాధమ్మ మరణవార్త తెలుసుకున్న భారాస రాష్ట్ర నాయకుడు, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్, భాజపా రాష్ట్ర నాయకుడు ఒద్దిరాజు రాంచందర్ రావు, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ శ్రీనివాస్ నివాసానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్, గాయపు జయపాల్ రెడ్డి, దిశ సభ్యులు గుజ్జునూరి బాబు రావు, బేతమళ్ళ చంద్రయ్య, గండు నాగన్న, కావటి నర్సయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.



# తొర్రూరు వార్త

# నిప్పు అంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

*నెల్లికుదురు మే 18 ప్రభాతవార్త :*

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఊరు పక్కనే ఉన్న చెలుకలకు నిప్పు అంటించడం వల్ల నలుగురు రైతులకు నష్టం వాటిల్లిందని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ ఊరు ప్రక్కనే ఉన్నటువంటి చేనుగట్లపై ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మొక్కజొన్న చేను సుమారు 20 ఎకరాల మేర



కాలుకుంటూ గ్రామం వరకు తీవ్రమైన మంటలు వ్యాప్తి చెందాయని గ్రామస్తులు చూసి తనకు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్ఐ చిర్ర రమేష్ బాబుకు ఫోను ద్వారా సమాచారం తెలపడం జరిగిందని తక్షణమే స్పందించిన ఎస్సై వెంటనే మహబూబాబాద్ ఫైర్ స్టేషన్ కి మరిపెడ ఫైర్ స్టేషన్ కి సమాచారం చరవేసి హుటాహుటిన రెండు ఫైర్ ఇంజన్లను రప్పించారని అన్నారు. అగ్ని కిలలు దాదాపుగా ఊర్లోకి రావడంతో వచ్చినటువంటి ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వాటర్ కానన్లతో తీవ్రంగా శ్రమించి మంటలు ఆర్పివేశారని తెలిపారు సమయానికి స్పందించిన ఫైర్ అధికారులు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా కాపాడినందుకు ధన్యవాదాలు తెలిపారు కాగా ఉవ్వెత్తున చెలరేగిన మంటల వల్ల బొల్లు చంద్రయ్య అనే రైతు స్టార్టర్ వైరు కాలిపోయి సుమారు 10,000 నష్టం వాటిల్లిందని అదేవిధంగా బొల్లు రాజేష్ చేనులో ఉన్నటువంటి మొత్తం ట్రిప్పు పైపులు కాలి సుమారు 50 వేల నష్టం వాటిల్లిందని బొల్లు రమణ చేను ప్రక్కన పల్సర్ బండి పార్కింగ్ చేసి వారి భూమి లోపలికి వెళ్లి వచ్చేసరికి బండి కాలిపోయిందని దీంతో పాటు పైపులు సైతం కాలిపోయి సుమారు 80,000 నష్టం వాటిల్లిందని కొంపల్లి శ్రీశైలం కు చెందిన కరెంటు వైరు డ్రిప్పు కాలిపోయి రూ“40 వేల నష్టం జరిగిందని తెలిపారు. ఫైర్ స్టేషన్ మహబూబాద్, మరిపెడ సిబ్బంది రమేష్ జీవన్, విశ్వనాథ్,రాజు, ఎండి పాషా, లచ్చిరాం, దేవోజి, నరేష్ శ్రమ కోర్చి ప్రజలను కాపాడిన వారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు

# దేవాలయ భూములకు హద్దుల ఏర్పాటు

*నెల్లికుదురు మే 18 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కు సంబంధించిన భూములలో సోమవారం దేవాదాయ శాఖ అధికారులు సర్వే ద్వారా హద్దులు నిర్ణయించి పకడ్బందీగా హద్దు రాళ్లను నాటారు ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ ఇన్స్పెక్టర్ నందనం కవిత మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ భూములు సర్వే నెంబర్ 489, 776, 777 నందు గల 5 ఎకరాల 15 గుంటలను సర్వే చేసి హద్దు రాళ్లు పెట్టడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఈనెల 29న ఇదే గ్రామానికి చెందిన శ్రీ రంగనాయక స్వామి దేవాలయం భూముల సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ జోనల్ సర్వేయర్ పసునూరి అనిల్, జూనియర్ అసిస్టెంట్ శేఖర్ అర్చకులు వెంకటరశ్వర శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు



## కమిటీ నియామకం పట్ల హర్షం

కేసముద్రం, మే 18, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కె.కేశవరావ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసినందుకు కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల



సమావేశంలో మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను త్వరితగతిన గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కమిటీ వెంటనే విధివిధానాలు ప్రకటించి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల నివాస స్థలం, డబుల్ బెడ్ రూం, ఉద్యమకారుల గుర్తింపు, మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సహాయం, అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. గుగులోత్ దస్రూనాయక్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలని, కమిటీ కాలయాపన చేయకుండా వెంటనే హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, జెఎసి పూర్వ కన్వీనర్ మోడెం రవీందర్ గౌడ్, విద్యార్థి, యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కర్పూరపు మురళి, తోట సుధాకర్, జల్లె జయరాజ్, బాలు మోహన్, సోమారపు వెంకటయ్య, చుంచు సూరయ్య, కీర్తి సమ్మయ్య, మాందాటి ఆంజనేయులు, నానబాల దూడయ్య, నాగరబోయిన చంద్రకళ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కొత్తగూడ, మే 18, ప్రభాత వార్త



మండలంలోని గుంజేడు కు చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ శిరబోయిన కళ్యాణ్ తల్లి కోమలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జి ల్లా ప్రధానకార్యదర్శి బానోత్ రూపీసింగ్ వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. కోమలమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ వల్లపు రంజిత్, బిక్షపతి నివాళులర్పించారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా 14 గంటలు అప్రమత్తంగా ఉండాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను పరిశీలన**

మహదేవపూర్, మే 18, ప్రభాతవార్త

సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరిశీలించారు. మే 21 నుండి జూన్ 01 వరకు కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చేపడుతున్న భద్రతా, బందోబస్తు మరియు ట్రాఫిక్ ఏర్పాట్లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్లు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు, కంట్రోల్ రూమ్, సీసీ కెమెరా పర్యవేక్షణ, భక్తుల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లను అధికారులతో కలిసి సమీక్షించారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ 24 గంటలు అప్రమత్తంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అలాగే విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి భక్తులకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. ఎస్పీ వెంట కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, మహదేవపూర్ ఎస్సై ఎన్.వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం

కొత్తగూడ, మే 18, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరం విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ బి లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ మేరకు స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో



అడ్మిషన్లకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాన్ని మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రణధీర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన వసతులు, ల్యాబులు, గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉచిత విద్య, ఉపాధి అవకాశాలు పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ఉపయోగించుకుని ఉన్నత చదువులు చదవాలని కోరారు. అర్హులైన విద్యార్థులందరూ గడువులోగా ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, స్థానిక నాయకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇంధన ధరలు తగ్గంచాలి.

కేసముద్రం, మే 18, ప్రభాతవార్త

పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కేసముద్రం అంబేద్కర్ సెంటర్లో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆటోకు తాళ్లు కట్టి లాగుతు ఆందోళన, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ప్రతి నెల పెంచడం



వల్ల జీవనోపాధి కోసం ఆటోలు నడుపుతున్న కార్మికులకుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినప్పుడు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ వినియోగదారులకు ధరలు తగ్గించకుండా క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయని పొదుపుసూత్రాలుచెబుతూన్నారన్నారు. ఇంధన ధరలు పెరగడం వల్ల నిత్యవసర సరుకులుధరలుపెరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆయిల్ కంపెనీల లాభం కోసం ప్రజా వ్యతిరేకవిధానాలు మానుకొని ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బొబ్బల యాకుబ్ రెడ్డి, చాగంటి కిషన్, నీరుటి జలంధర్, జల్లే జయరాజ్, సోమరపు ఎల్లయ్య, ఎండి యాకుబ్ పాషా, ఆటో కార్మికులు బెజ్జం నాగరాజు, ఎండి రబ్బాని, యాకన్న, పాషా పాల్గొన్నారు.




## ఉత్సాహంగా 2కే రన్ ప్రారంభించిన ఎంపీడీవో

కొత్తగూడ మే18 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన



2కే మారథాన్ రన్ ఉత్సాహంగా సాగింది. ఈ పరుగును ఎంపీడీవో మీర్జా మునవర్ బేగ్ ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్ నుండి బైపాస్ రోడ్డు వరకు సాగిన ఈ పరుగులో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువతే దేశానికి ఆదర్శం అని, యువత శారీరక దృఢత్వంతో పాటు సామాజిక చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ మరియు స్థానిక యువజన నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

గూడూరు, మే 18, ప్రభాతవార్త

ఈ వానాకాలం సాగుకు రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని గూడూరు సిఐ వినయ్‌కుమార్ కోరారు. గూడూరులోని రైతు



వేదికలో సోమవారం మండలంలోని విత్తన విక్రయ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. వానాకాలం సాగుకు సంబంధించి రైతులు పండించే పంటలకు అనుగుణంగా సరిపడా సంబంధిత విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే డీలర్లు విక్రయించాలని కోరారు. నకిలీ విత్తనాల విక్రయించే ప్రయత్నం చేయవద్దని, అలాంటి వారిపై చర్యలు తప్పవన్నారు. విత్తన ప్యాకెట్లపై సరైన కంపెనీ లేబుళ్లు ఉన్న వాటినే విక్రయించాలని, ప్రతి కొనుగోలుకు సంబంధించి రైతులకు బిల్లులు ఇవ్వాలని సూచించారు. రైతుల నమ్మకాలను వమ్ము చేయకుండా వారికి పంటల్లో సరైన దిగుబడి వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని డీలర్లను కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఎఓ మాలిక్ పాల్గొన్నారు.

## గూడూరులో 2కె మారథాన్

గూడూరు, మే 18, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం గూడూరులో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పట్టణంలో 2కె మారథాన్ నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుండి తహసిల్ కార్యాలయం వరకు మారథాన్ కొనసాగింది. ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ పృథ్వీరాజ్, ఎంఇఓ ఎ సుజాత, సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలు నాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయతి కార్యదర్శి




మధుమోహ న్నాయుడు, హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతి, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## రూ.14.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల





### పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

**మే 18, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్:**

బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.14,45,500 విలువైన సీఎంఆర్ఎఫ్ ( సి ఎం ఆర్ ఎఫ్ ) చెక్కులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అత్యవసర వైద్య సహాయం అందిస్తూ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పనిచేస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హుల దరి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్, మహిళా సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.

# సరస్వతీ పుష్కరాలకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

కాళేశ్వరం కు ప్రత్యేక బస్సులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్

**మే 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:**

ఈనెల మే 21 నుండి జూన్ 1 వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా గోదావరి ప్రాణహిత మరియు సరస్వతీ నదుల సంఘం స్థలమైన పవిత్ర క్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో ఘనంగా నిర్వహించబడుతున్నాయని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్ స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసిందని అన్నారు. కాళేశ్వరం కు రీజియన్ లోని తొమ్మిది డిపో నుండి ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా వరంగల్ రీజియన్ లోని హనుమకొండ, వరంగల్ 1, వరంగల్ 2, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట డిపోల ద్వారా మొత్తం 59 బస్సులు నిత్య సేవలుగా నడుపుస్తున్నాయని అన్నారు. పుష్కరాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకమైన బస్సులు నడపడానికి ఆర్టీసీ సిద్ధం చేయబడిందని అన్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ మరియు కరీంనగర్ జిల్లాల లోని వివిధ ప్రాంతాల నుండి కాళేశ్వరం కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నాయని అన్నారు. సరస్వతి అంత్య పుష్కరాలు 2026 సందర్భంగా భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3360 బస్సులను వినియోగించి 5572 ప్రత్యేక ట్రిప్పులు నిర్వహించేందుకు భారీ ప్రణాళిక రూపొందించింది అని అన్నారు. రీజియన్ లోని 9 డిపోల నుండి కూడా కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని అన్నారు. అదనంగా హనుమకొండ బస్ స్టేషన్ నుండి కూడా ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచబడతాయని వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్ అన్నారు. పుష్కరాలు జరిగే పన్నెండు రోజుల్లో వరంగల్ రీజియన్ నుండి ప్రతిరోజు 125 ట్రిప్పులు నడపడానికి ప్రణాళిక సిద్ధం చేశామని సెలవు దినాల్లో 140 ట్రిప్పులు నడపడానికి ప్లాన్ చేశామని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కాళేశ్వరంలో జిల్లా యంత్రాంగం సహకారంతో 4.36 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్ స్టేషన్లను ఏర్పాటు జరుగుతున్నాయని అన్నారు. భక్తుల కోసం త్రాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు చేయబడినవని, ప్రయాణికుల కోసం వెయిటింగ్ షెడ్లు, సిబ్బంది విశ్రాంతి గదులు, తాత్కాలిక బస్ స్టేషన్ లో విద్యుత్ ఏర్పాటు చేయబడింది అని అన్నారు. అలాగే పర్యవేక్షణ కోసం రెండు మొబైల్ టూ వీలర్ లు పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేశామని, కాళేశ్వరం లో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన బస్టాండ్ వద్ద క్యాంటీన్ సౌకర్యం కూడా కల్పించబడుతుంది అని అన్నారు. సరస్వతి అంత్య పుష్కరాలు 2026 సందర్భంగా భక్తులకు సురక్షిత మైన సౌకర్యంతమైన మరియు సమర్థవంతమైన రవాణా సేవలు లభించేందుకు టి జి ఎస్ ఆర్టీసీ అన్ని విధాలుగా సమగ్ర ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( మెకానికల్ ) పి. మహేష్ మరియు ఆర్ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ భవాని పాల్గొన్నారు



# ఆరోగ్య చైతన్యానికి అడుగులు

**ఆత్మకూరు, ప్రభాతవార్త మే 18:**

ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో వాక్థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా క్రీడాశాఖల సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర వాక్థాన్ నిర్వహించారు. ప్రజలు నడక, వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతిరోజూ కొంత సమయం నడక, వ్యాయామానికి కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ఎం. జగన్ మోహన్ రెడ్డి, ఆత్మకూరు సర్పంచ్ శ్రీమతి పర్వతగిరి మహేశ్వరి రాజు, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ యోగిత, ఏపీఓ రాజిరెడ్డి, హెచ్ఎం రాజు, గ్రామ కార్యదర్శి శ్వేత, ఉప సర్పంచ్ పైడిది, వార్డు సభ్యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**ధర్మసాగర్, మే 18 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి, ముప్పారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం నారాయణగిరి సర్పంచ్ పుట్టా రేణుక అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు, ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీతో పాటు సీసీ రోడ్ల ప్రారంభోత్సవం నిర్వహించారు. నారాయణగిరిలో 40, ముప్పారంలో 64, సోమదేవరపల్లిలో 4 ఇండ్లకు కలిపి మొత్తం 114 మంజూరి పత్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా ముప్పారం గ్రామంలో గౌడ, కురుమ కమ్యూనిటీ హాళ్ళు, నారాయణగిరిలో ముదిరాజ్ మహిళా కమ్యూనిటీ భవనాల మంజూరును ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాన్ని రూ.1400 కోట్లతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. ధర్మసాగర్ మండలంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా రైతులకు సబ్సిడీలు వంటి పథకాలు మహిళలకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. నారాయణగిరి గ్రామానికి తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ మంజూరు కానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ సిద్దార్థ నాయక్, పీఆర్ ఈఈ సైదులు రెడ్డి, పీఆర్ డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, మండల విద్యాధికారి రాంధన్, ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు, అధికారులు పాల్గొన్నారు

## అంతిమయాత్రలో పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్

**రాయపర్తి ప్రభాతవార్త మే 18**



రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దె మాధవరావు తండ్రి గద్దె అనుమయ్య ఈరోజు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు కొత్తూరు గ్రామానికి చేరుకుని గద్దె అనుమయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తరువాత నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని మృతుడికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బోనాల పండుగలో ఘర్షణ

**హసన్ పర్తి, మే 18, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని వంగపహాడ్ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన బోనాల పండుగలో వివిధ వ్యక్తుల మధ్య ఘర్షణలు చోటుచేసుకుని కత్తులతో దాడి చేయడం వలన ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 17వ తేదీ ఆదివారం కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో బి రన్న స్వామి కళ్యాణ ఉత్సవాలు జరిగాయి. రాత్రి సుమారు 7:30 గంటలకి కోరే కుమారస్వామి ఇంటి వద్ద వారు బంధువు మిత్రులందరికీ తన ఇంటి దగ్గర భోజనాలు చేస్తుండగా గుండబోయిన రాకేష్ తండ్రి వెంకటేష్ నివాసము వంగపహాడ్ గ్రామం అనే వ్యక్తి గ్రామంలో అనేక సార్లు గొడవలు చేసినాడు, కేసులు కూడా నమోదు అయినవి. అతను కుమారస్వామి ఇంటి ముందుకు వచ్చి మద్యం తాగుతూ బీర్ సీసా పట్టుకొని న్యూసెన్స్ చేస్తుండగా ఎందుకు ఇలా చేస్తున్నావ్ అని కుమారస్వామి కొడుకు హృషికేష్ అడిగి ఇక్కడి నుండి వెళ్ళిపోమని చక్కగా చెప్పగా వెంటనే కోపంతో బీరు సీసా పగలగొట్టి విచక్షణారహితంగా అక్కడ ఉన్నవారి మీద దాడి చేశాడు. అందులో కోరే హృషికేష్ కి దవడ పై తీవ్ర గాయం జరిగింది. వెంటనే రాకేష్ తన ఇంట్లో కి వెళ్లి రెండు కత్తులు తీసుకొచ్చి అక్కడే ఉన్న కోరే కుమారస్వామి, కొమ్మ బిక్షపతి నీ గాయపరిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి నిందితుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేందర్ తెలిపాడు.

# కొనుగోలు చేసి తరలించిన ధాన్యం సిఎంఆర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, మే 18, ప్రభాతవార్త



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఈ క్రమంలో రైస్ మిల్లర్లు ధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా గోదాములు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గత ఖరీఫ్ లక్ష్యాలు పూర్తి చేసిన రైస్ మిల్లర్లు ఈసారి కేటాయించిన ధాన్యం లక్ష్యాల సాధన ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా తరలించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని, రోజుకు 10 నుండి 15 లారీలు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు అవసరమైన హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని, ధాన్యం దిగుమతిలో ఆలస్యం లేకుండా పర్యవేక్షి ంచాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు తమకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్,మే 18, ప్రభాతవార్త** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన పర్వీన్ సుల్తానా, ఫర్జానా నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కమ్మరి రాజేశ్వరి నిరుపేద అయిన తనకు ఒంటరి మహిళ పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన ముజ్జిగ స్వప్న కూలి పని చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్ సి నేతకాని గూడెంలో మంజూరు అయిన బోర్ వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం వినాయక నగర్ కాలనీవాసులు తమ కాలనీలో ఇండ్ల మధ్యలో నిర్వహిస్తున్న బీడీ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మాకులపేట గ్రామానికి చెందిన ముత్తినేని రాజమణి తన పొలంలో సాగు చసిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పూర్తిగా నాశనం చేశాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 64 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఇంటి నుండి గెంటేసిన కన్నకొడుకు

–న్యాయం చెయాలని కలెక్టర్‌కు విన్నపం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



నవమాసాలు మోసి పెంచి పెద్దచేసిన తల్లిని ఒ కొడుకు బుక్కేడు బువ్వ కూడా పెట్టకుండా ఇంటి నుండే గెంటేసిన విషాదకర సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటిలో చోటుచేసుకుంది. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో న్యాయం చేయాలని సోమవారం కలెక్టర్‌కు వినతి అందజేశారు. గొట్టం సీతమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రంకు చెందిన నాకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉండగా తన భర్త మరణాంతరం మాకు ఉండబడిన 256/187/2/2 సర్వే నెంబర్‌లో 15గుంటల భూమిని నా కుమారుడు, అతని బార్య, బావమరిది, మరొక వ్యక్తితో కలసి నాకు సమాచారం ఇవ్వకుండా నా సంతకాన్ని ఫోర్జరీ చేసి అక్రమ పద్ధతిలో వారసత్వం కింద రిజిస్ట్రేషన్ చేయించుకొని నన్ను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నేను, నా భర్త కష్టపడి కట్టుకున్న రెండు పోర్షన్‌ల ఇల్లులో ఒక పోర్షన్‌లో నా కుమారుడు, మరోక పోర్షన్‌లో నేను, నా కుమార్తె నివాసం ఉంటుండగా నా భర్త మరణాంతరం ఆ ఇంటి నుండి నన్ను బయటకు గెంటేశారని ఆరోపించారు. నాటి నుండి గత ఐదు సంవత్సరాలుగా కేసముద్రం పోలీస్ స్టేషన్, తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరుగుకపోవడంతో 25/06/2025తేదిన మహబూబాబాద్ ఆర్డివోను సంప్రదించి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. దీంతో విచారణ చేసి నా కుమారున్ని పిలిపించి 24/03/2026 తేదీన కౌన్సిలింగ్ ఇవ్వగా నన్ను ఎలాంటి ఇబ్బంది పెట్టనని, ఆర్డివో సమక్షంలో ఒప్పుకోని ఇంటికి వెళ్లాక నా కొడుకు తీరు మారలేదని నాకు ఎలాంటి న్యాయం జరుగలేదని తెలిపారు. ప్రస్తుతం నేను వృద్దాప్యంలో ఉన్నానని గత ఐదు సంవత్సరాలుగా న్యాయం కోసం తిరుగుతూ ఆరోగ్యం క్షీణిస్తుందని ఇప్పటికైనా చొరవ తీసుకొని నా ఇంటిపై నాకు పూర్తి హక్కు కల్పించి నాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## -డియంహెచ్‌వో రవిరాథోడ్

మహబూబాబాద్ టౌన్,మే18,ప్రభాతవార్త:



టిబి వ్యాది రహిత జిల్లాగా మహబూబాబాద్‌ను తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డియంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాది నిర్మూలన లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో మరింత సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. టిబి అనుమానితులను త్వరితగతిన గుర్తించి పరీక్షలు నిర్వహించడం, చికిత్స మానివేయకుండా పర్యవేక్షణ చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా నిక్షయ్ పోర్టల్‌లో వివరాలను సకాలంలో నమోదు చేయాలని ఆదేశించారు. టివి నియంత్రణ కార్యక్రమాల అమలు, లక్ష్యాలు, పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ అర్జున్ కొప్పు ప్రసాద్, అశోక్, సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యారంలో 2కే రన్

–పాల్గొన్న ఎంపిడివో, సర్పంచ్

బయ్యారం,మే18,ప్రభాతవార్త:

ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఎంపిడివో ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ ఉత్సాహంగా సాగింది. ఈ పరుగును ఎంపీడీవో దీపిక జెండా ప్రారంభించారు. ఈ 2కే రన్ ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ పరుగులో యువత, అధికారులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యువత దేశానికి ఆదర్శమని శారీరక దృఢత్వంతో పాటు సామాజిక చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతికిషన్ నాయక్, ఎస్సై ప్రశాంత్‌బాబు, ఎంఈవో లక్ష్మణ్‌రావు, డాక్టర్ విజయ్‌కుమార్, ఎంపీడీవో, ఫారెస్ట్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

బయ్యారం,మే18,ప్రభాతవార్త:

బయ్యారం మండలం జగ్గుతండా పంచాయతీలో కొన్ని సంవత్సరాలుగా మరామత్తులకు నోచుకొని బోర్లను రిపేర్ చేయించి నీటి ఎద్దడి లేకుండా గ్రామస్థులకు నీటి సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడడామే తమ బాధ్యత అన్నారు. కొన్ని సమస్యల కారణంగా మిషన్ భగీరథ నీరు నిలిచిపోవడంతో వాటిపైనే ఆధారపడ్డ ప్రజల ఇబ్బందులను గ్రహించి వీదుల్లో నిరుపయోగంగా ఉన్న బోర్లను మరామత్తు చేయించి నీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. దీనిలో బాగంగా బంజరతండాలోని పాత బోర్‌కు మోటార్ బిగించడం జరిగిందన్నారు. తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, గ్రామస్థులు నాగబాబు, పద్మ, సమ్మయ్య, ఇంజుమామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యతండాలో ఘనంగా బొడ్రాయి వేడుకలు

బయ్యారం,మే18,ప్రభాతవార్త:

మండలంలోని బాల్యతండాలో బొడ్రాయి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర కల్పనా సునిల్‌నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో ఆయా పార్టీల నాయకులు పాల్గొని అమ్మవారికి బోనం, పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# ఆరోగ్య చైతన్యానికి 2కే రన్ దొహదం చేస్తుంది

చిన్నగూడూరు,మే18,ప్రభాతవార్త:

ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని దాశరథి ప్రాంగాణంలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో 2కే ర్ నిర్వహించగా ఎస్సైన కుశ కుమార్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించాడు. ప్రజలలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2కే రన్‌లో యువత, ఉద్యోగులు, అధికారులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రజిని, ఎంఈవో రవికుమార్, ప్రవీణ్‌కుమార్, భాస్కర్, సర్పంచ్‌లు రమేష్, కమలాకర్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మరిపెడ,మే18,ప్రభాతవార్త:

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో 20సంవత్సరాల క్రింత పదొవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కాలం ఎంత దూరం చేసినా పాఠశాల అనుబంధం మాత్రం ఎప్పటికీ చెరగదని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఎంతోకాలం తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగాణం సందడి వాతావరణంతో నిండిపోయింది. ఒకప్పుడు కలసి చదివిని తరగతి గదులు, ఆడుకున్న మైదానాలు, చిన్ననాటి అల్లర్లు అన్ని ఒక్కసారిగా కళ్లముందు మెదిలాయి. గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, జ్ఞాపికల అందజేత ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదయ్య, రామచంద్రయ్య, అశోక్, విశ్వనాథ్, వీరన్న, మోమిన్, రమేష్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

----

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి...




–జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీసు, పౌర సరఫరాలు సంస్థ, వ్యవసాయ, రవాణా, సహకార శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు మరియు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్‌లో నమోదు చేయడంలో జాప్యం జరుగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ట్యాబ్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, కొనుగోలు వివరాలను సమయానికి అప్‌డేట్ చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రవాణా, మిల్లింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో పుష్కరాల సాంస్కృతిక ఏర్పాట్ల పరిశీలన..

–భక్తులను ఆకట్టుకునేలా కళా ప్రదర్శనలు...

–భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహ రెడ్డి

మహదేవపూర్, మే 18, ప్రభాతవార్త



మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలో జరుగనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పుష్కరాల సమయంలో భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రముఖ కళాకారులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు భక్తులను ఆకట్టుకునే విధంగా సంగీత, నృత్య, జానపదాలు వంటి కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు సమయపాలనతో, క్రమబద్ధంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, వేదికలు, సౌండ్, లైటింగ్ తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ పరిశీలనలో తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యాలయ పరిపాలన అధికారి విజయ్, భూపాలపల్లి టీఎస్సెస్ కళాకారుడు మైసా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల విధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి

–జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




సరస్వతి అంత్య పుష్కరాల విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పుష్కర విధులు కేటాయించిన అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఈ 12 రోజులు చాలా ప్రధానమని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుకున్నామని, ఆవిధంగానే అంత్య పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన విధులను బట్టి ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని, తగు చర్యలు నిమిత్తం ఆయా శాఖలకు సిఫారసు చేయనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకు పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి రోజు స్వామీజిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటో కాల్ పాటించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమాచారం సమగ్రంగా అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని, అలాగే వాకి టాకీ ద్వారా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ 12 రోజులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా గజ ఈతగాళ్ళతో నాటు పడవల ద్వారా పహారా నిర్వహించనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా షటిల్ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులను ఎదుర్కోనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం..




**మహదేవపూర్, మే 18, ప్రభాతవార్త** భవిష్యత్తులో సంభవించే ఎలాంటి విపత్తులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు స్పందన దళం సూచనల మేరకు కాళేశ్వరం నదీ పరివాహక ప్రాంతంలో సోమవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వరదలు సంభవించిన సందర్భంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందనా బృందాలు ఎలా పనిచేయాలనే అంశాలపై ఈ మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా వరదల కారణంగా ముంపునకు గురై చిక్కుకున్న ప్రజలను ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో సురక్షితంగా రక్షించే చర్యలను ప్రదర్శించినట్లు తెలిపారు. బోటులు, లైఫ్ జాకెట్ల సహాయంతో ప్రజలను రక్షించి, ప్రథమ చికిత్స అందజేసి అంబులెన్సుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి సహాయక చర్యల నిర్వహణ తీరును దగ్గరుండి పర్యవేక్షించారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ఎలా రక్షించాలనే అంశంపై మాక్‌డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ శాఖలు సంసిద్ధత సాధించడానికి మాక్‌డ్రిల్ ఎంతో కీలకమని తెలిపారు. జిల్లాలో వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ద్వారా అవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక వర్షపాతం నమోదై అత్యవసర పరిస్థితిలు ఏర్పడే అవకాశమున్నందున కాళేశ్వ రంలో మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు వివరించారు. అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరంలో ఎన్‌డీఎంఏ ఆదేశాల మేరకు వరద సహాయక మాక్ డ్రిల్

–గోదావరి తీరంలో వరద ముందస్తు చర్యలు..

–కాళేశ్వరంలో రెస్క్యూ బృందాల మాక్ డ్రిల్...



**మహదేవపూర్, మే 18, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాళేశ్వరంలో గోదావరి నదిపై వరదలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలపై ప్రజలకు మరియు సిబ్బందికి అవగాహన కల్పించే ఉద్దేశంతో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మాక్ డ్రిల్‌ను ఎస్‌డీఆర్‌ఎఫ్, రెస్క్యూ బృందాలు, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొని మాక్ డ్రిల్‌ను పరిశీలించారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించడం, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, సమాచార వ్యవస్థలో సమన్వయం వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ..వర్షాకాలంలో వరదల ప్రమాదం అధికంగా ఉండే ప్రాంతాల్లో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ పోలీస్ మరియు రెస్క్యూ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో, సర్పంచ్

గణపురం, మే 18, ప్రభాత వార్త

గణపురం ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీవో ఎం భాస్కర్. సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్. ఏపీఎం రాజు పరిశీలచారు. మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువులో జరుగుతున్న పూటిక పనులను పనులను పరిశీలించారు. ముందుగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలు ఉదయం ఐదు గంటల నుండి 9 గంటల వరకు నాలుగు గంటలు పనిచేసి రెండు ఫోటోలు దిగి ఎండ తగలక ముందే ఇంటికి వెళ్లాలన్నారు. కొలతల ప్రకారం పనులు చేయడం వల్ల ప్రతి రోజు 307 రూపాయల కూలి పడుతుందన్నారు. ట్రాక్టర్లలో మట్టిని జాగ్రత్తగా పోయాలని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ. వార్డ్ మెంబర్ అనిల్. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి. ఆశా వర్కర్ మోనిక నాయకులు సైదులు. శంకర్. తదితరులు పాల్గొన్నారు.